తెలంగాణ లెజెండ్
THE VOICE OF THE TELANGANA
(ది వాయిస్ ఆఫ్ ది తెలంగాణ)....
తెలుగు దినపత్రిక

మహబూబ్ నగర్ | సంపుటి : 8 | సంచిక : 143 | ఆదివారం, మే 11, 2025 | పేజీలు : 8 | వెల : 2/-

## పెళ్లైన 3 రోజులకే బోర్డర్‌కు జవాన్.. కన్నీటితో సాగనంపిన కుటుంబం



ప్రస్తుతం భారత్–పాకిస్తాన్ ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో సెలవుల్లో ఉన్న జవాన్లను ఆర్మీ ఉన్నతాధికారులు బార్డర్ కు తిరిగి రావాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఈక్రమంలో పెళ్లైన మూడు రోజులకే ఓ జవాన్ కు బార్డర్‌కు తిరిగిరావాలని పిలుపు రావడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. వివరాల్లోకి వెళితే.. మహారాష్ట్రకు చెందిన జవాన్ మనోజ్ పాటిల్‌కు ఈనెల 5న వివాహం జరిగింది. అయితే, వివాహ సెలవుల మీద ఉన్న జవాన్ మనోజ్ పాటిల్‌కు.. భారత్–పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల దృష్ట్యా బార్డర్‌కు తిరిగి రావాలని పిలుపొచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టుకున్నారు. మనోజ్ భార్య యామిని 'నా సిందూరాన్ని దేశ రక్షణ కోసం బార్డర్‌కు పంపుతున్నా' అంటూ కన్నీరు పెట్టుకుంది. కుటుంబ సభ్యులందరూ కలిసి మనోజ్ ను రైలు ఎక్కించి బార్డర్ కు పంపుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, పాక్ కాల్పుల్లో మరో జవాన్ మృతి చెందారు. నిన్న ఏపిలోని సత్యసాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్ అనే జవాన్ వీరమరణం పొందారు.

# పాకిస్తాన్ అసత్య ప్రచారం చేస్తోంది...


## –400 సేఫ్: సోఫియా ఖురేషి



**న్యూఢిల్లీ:** భారత్‌పై కవ్వింపు చర్యలకు దిగి పాక్ తీవ్రంగా నష్టపోయిందని ఇండియన్ ఆర్మీ తెలిపింది. భారత్–పాకిస్తాన్ కాల్పుల విరమణ ప్రకటన తర్వాత శనివారం విలేకరుల సమావేశంలో కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ.. భారత్ %ూ%–400తోపాటు బ్రహ్మోస్ క్షిపణి స్థావరాలను పాకిస్తాన్ వైమానిక దళానికి చెందిన %జేఖీ%–17 నాశనం చేసిందంటూ పాకిస్తాన్ తప్పుడు ప్రచారం చేసిందన్నారు. %ూ%–400 సేఫ్ అని.. భారత ఆర్మీకి ఎలాంటి నష్టం జరగలేదని తెలిపారు. భారత సాయుధ దళాలు పాకిస్తాన్‌లోని ప్రార్థనా స్థలాలను భారత్ టార్గెట్ చేయలేదని చెప్పారు. సిర్సా, జమ్మూ, పఠాన్‌కోట్, భటిండా, నలియా, భుజ్‌లోని మన వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయని పాకిస్తాన్ అసత్య ప్రచారం చేసిందని పేర్కొన్నారు. పాకిస్తాన్ ఆర్మీ బేస్‌లను, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను భారత సైన్యం ధ్వంసం చేసిందని చెప్పారు.

## భారత్, పాక్ కాల్పుల విరమణకు అంగీకరించాయి: డోనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్ :** ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత, పాకిస్థాన్‌ల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. సరిహద్దు ప్రాంతాల్లో పాక్ సైనికులు కాల్పులు జరపగా.. దాన్ని భారత్ సమర్థవంతంగా తిప్పి కొడుతోంది. ఈ కాల్పుల వల్ల కొందరు సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. భారత్, పాకిస్థాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని.. అందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని ట్రంప్ ట్రూత్‌సోషల్‌లో పోస్ట్ చేశారు. 'అమెరికా మధ్యవర్తిత్వంలో రాత్రంతా చర్చలు జరిగాయి.. తక్షణమే కాల్పుల విరమణ ఒప్పందానికి భారత్–పాక్ అంగీకరించాయి. సరైన సమయంలో ఇరు దేశాలు విజ్ఞతతో, తెలివిగా వ్యవహరించాయని. అందుకు ధన్యవాదాలు' అంటూ ట్రంప్ పోస్ట్ చేశారు.



## ఇస్లాం పేరుతో పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది

పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారతదేశ వ్యాప్తంగా పాకిస్థాన్‌పై ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్.. ఆపరేషన్ సింధూర్‌ని చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశఆరు. ఇస్లాం పేరుతో పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఆయన మండిపడ్డారు. భారత్‌ను మతప్రాతిపదికన విభజించాలని పాక్ ప్రయత్నిస్తోందని అన్నారు. ఆపరేషన్ సింధూర్‌ని చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశఆరు. భారత్‌లో 23 కోట్ల మందికి పైగా ముస్లింలు ఉంటున్నారని.. హిందూ, ముస్లింల మధ్య ఘర్షణను పాక్ కోరుకుంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్విజాతి సిద్ధాంతాన్ని మా పూర్వీకులు తిరస్కరించారని ఓవైసీ అన్నారు. ద్విజాతి సిద్ధాంతంపై ఏర్పడిన పాకిస్థాన్.. ఆఫ్ఘనిస్థాన్‌పై ఎందుకు దాడి చేస్తోందని, ఇరాన్ సరిహద్దుల్లో ఎందుకు బాంబులు వేస్తోందని, ఆఫ్ఘన్లు, ఇరానియన్లు ముస్లింలు కాదా? ఆయన ప్రశ్నించారు.



## మిస్ వరల్డ్ పోటీలపై యుద్ధం ఎఫెక్ట్..
## – సీఎం రేవంత్ దూరం



**హైదరాబాద్ :** భారత్ పాకిస్థాన్ యుద్ధ ప్రభావం హైదరాబాద్ లో జరిగే మిస్ వరల్డ్ –2025 పోటీలపై పడింది. నేటి సాయంత్రం జరగనున్న 72వ మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. యుద్ధం నేపథ్యంలోనే దూరంగా ఉంటున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇవ్వాల్సిన డిన్నర్ ను కూడా రద్దు చేసుకున్నారు. ఇదిలా ఉండగా.. ఇండో %–% పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలని, లేదా వాయిదా వేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. యుద్ధం నేపథ్యంలోనే దూరంగా ఉంటున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇవ్వాల్సిన డిన్నర్ ను కూడా రద్దు చేసుకున్నారు. నేటి నుంచి ఈనెల 31వ తేదీ వరకూ నగరంలోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట బందోబస్త్ ఏర్పాట్లు చేస్తోంది. జూన్ 1న హైటెక్స్ లో గ్రాండ్ ఫినాలే జరగనుండగా.. 120 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు.

# ముగిసిన యుద్ధం
## – అధికారికంగా ప్రకటించిన భారత్

**న్యూఢిల్లీ:** భారత్ – పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరిందని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు.. ఈ కాల్పులు విరమణ ఒప్పందం నేటి సాయంత్రం అయిదు గంటల నుంచి అమలులోకి వచ్చిందని తెలిపారు.. నేటి మధ్యాహ్నం 3.35 కి పాకిస్థాన్ మిలటరీ ఆపరేషన్ డైరెక్టర్ జనరల్ మన మిలటరీ ఆపరేషన్ డైరెక్టర్ కు ఫోన్ చేసి కాల్పుల విరమణ ప్రతిపాదన చేశారని తెలిపారు.. దీనిపై ఉన్నతస్థాయి అధికార యంత్రాంగంతో చర్చలు జరిపిన అనంతరం విరమణకు భారత్ కూడా అంగీకరించిందన్నారు.. అంతే కాకుండా భారత్, పాక్ కు చెందిన మిలటరీ జనరల్స్ మధ్య ఈ నెల 12 వ తేదిన చర్చలు జరగనున్నాయని కూడా మిస్రీ ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో చెప్పారు.. . ఈ సాయంత్రం నుంచి భూ, గగన, సముద్ర తలాల నుంచి ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని తెలిపారు.




## స్వయంగా కాలువలకు నీరు విడుదల చేస్తాను



**అమరావతి :** ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జులైలోగా హంద్రీనీవా విస్తరణ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. హంద్రీనీవా సుజల స్రవంతి మొదటి దశ కాలువ పనులను సిఎం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జూలై 10 న తానే స్వయంగా కాలువలకు నీరు విడుదల చేస్తానని స్పష్టీకరణ ఇచ్చారు. ఇంజినీర్లు, అధికారులను అడిగి పనులు జరుగుతున్న తీరుపై ఆరా తీశానని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## ఆపరేషన్ సిందూర్..
# కీలక ఉగ్రవాదులను లేపేసిన భారత్ సైన్యం



**న్యూఢిల్లీ :** ఆపరేషన్ సిందూర్ లో జైష్–ఎ–మొహమ్మద్, లష్కరే తోయిబా ఉగ్ర సంస్థలకు సంబంధించిన కీలక ఉగ్రవాదులను భారత ఆర్మీ మట్టుబెట్టినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మే 7వ తేదీ బుధవారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని లష్కరే తోయిబా, జైషేతోపాటు తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత ఆర్మీ దాడి చేసింది. భారత దాడుల్లో 100మందికి పైగా ఉగ్రవాదులు మరణించినట్లు అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. మే 7వ తేదీ బుధవారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని లష్కరే తోయిబా, జైషేతోపాటు తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత ఆర్మీ దాడి చేసింది. అయితే, చనిపోయిన వారిలో లష్కరే తోయిబా, జైషే ఉగ్రసంస్థల్లో కీలకంగా ఉన్న ముదస్సర్ ఖాదియన్ ఖాస్, హఫీజ్ ముహమ్మద్ జమీల్, మొహమ్మద్ యూసుఫ్ అజార్, ఖలీద్ (అబు ఆకాషా), మొహమ్మద్ హసన్ ఖాన్ అనే ఐదుగురు ఉగ్రవాదులు ఉన్నారని వర్గాలు తెలిపాయి. ఇందులో మొహమ్మద్ యూసుఫ్ అజార్.. జైషే చీఫ్ మసూద్ అజార్ బావమరిది అని నివేదికలు వెల్లడించాయి. కాగా, ఈ దాడుల్లో మసూద్ ఇప్పటికే తన సోదరుడిత్ సహా 10 కుటుంబ సభ్యులు, నలుగురు సన్నిహితులను కోల్పోయాడు. మే 7వ తేదీ బుధవారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని లష్కరే తోయిబా, జైషేతోపాటు తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత ఆర్మీ దాడి చేసింది. భారత దాడుల్లో 100మందికి పైగా ఉగ్రవాదులు మరణించినట్లు అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని అంగీకరిస్తూ లేఖ కూడా విడుదల చేశాడు. ఎయిర్ ఇండియా హైజాక్ సూత్రదారి తొలగించబడిన ఈ ఉగ్రవాదులు పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థలలోని అత్యంత ఉన్నత స్థాయి వ్యక్తులలో కొందరు, లష్కరే తోయిబా మరియు జైషే మొహమ్మద్ రెండింటితో బలమైన సంబంధాలు కలిగి ఉన్నారు.

# జాతీయ బీసీ సేనకు రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ

**- ఫరూక్నగర్ మండల్ బీసీ సేన మహిళ అధ్యక్షురాలు జక్కుల జలజ ఆధ్వర్యంలో**

**- చించోడు గ్రామంలో బీసీ సేన మహిళా గ్రామ కమిటీ ఎన్నిక**

**- మహిళ గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా వడ్ల సుజాత**



**షాద్ నగర్ తెలంగాణ లెజెండ్ ప్రతినిధి :** ఫరూక్ నగర్ మండల్ చించోడు గ్రామంలో జాతీయ బీసీ సేన మండల అధ్యక్షురాలు జలజ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చించోడు గ్రామ మహిళా బీసీ సేన అధ్యక్షురాలు ఎన్నిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిసి సేన నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి నియోజకవర్గం కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్ ఫరూక్ నగర్ మండలం అధ్యక్షులు మేకల వెంకటేష్ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు చిన్న బాల్రాజ్ చౌదర్ గూడా మండల్ మహిళా అధ్యక్షురాలు పేట జయ శ్రీకాంత్ మహిళ కార్యవర్గం స్రవంతి, వసంత, శారద పాల్గొని గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది గ్రామ మహిళా అధ్యక్షురాలుగా వడ్ల సుజాత, ఉపాధ్యక్షురాలుగా చాకలి కల్పన కార్యదర్శిగా గుంటి రంగమ్మ, బండాల శకుంతల, కోశాధికారిగా వడ్ల సుమలత లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలు విద్య సామాజిక ఆర్థికంగా ఎదిగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అదేవిధంగా బీసీలందరూ సమర్థంగా ఉండి సాధించుకోవాల్సిన బీసీలు కేవలం ఓట్ బ్యాంకు కాకుండా అన్ని రంగాలలో ఐక్యతగా ఉండి తమ హక్కులను సాధించుకోవాల్సిందిగా గ్రామ ప్రజలతో మమేకమై విన్నవించడం జరిగింది కార్యక్రమంలో గ్రామ మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

---

# డాక్టర్ శ్వేతకు 'ఉత్తమ వైద్యురాలిగా' రాజ్ న్యూస్ అవార్డు

**- మంత్రుల చేతులమీదుగా అవార్డు ప్రదానం**

**- లీమ్స్ హాస్పిటల్‌కు గర్వకారణం: డాక్టర్ రామ్ రాజ్**

**హైదరాబాద్ తెలంగాణ లెజెండ్ :** వైద్యరంగంలో అంకితభావంతో సేవలందిస్తున్న శంషాబాద్‌కి చెందిన లీమ్స్ హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ శ్వేతకు రాజ్ న్యూస్ 'ఉత్తమ వైద్యురాలు' అవార్డు లభించింది. ఈ సందర్భంగా రాజ్ న్యూస్ సంస్థ ఆధ్వర్యంలో నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు డాక్టర్ శ్రీధర్ బాబు, సీతక్క చేతులమీదుగా డాక్టర్ శ్వేతకు అవార్డు ప్రదానం జరిగింది. "సేవకు గుర్తింపుగా గౌరవం" %-% మంత్రి శ్రీధర్ బాబు"వైద్యులు రోజూ ప్రజల ప్రాణాలను కాపాడే ధైర్యవంతులుగా నిలుస్తున్నారు. వారు అందించే సేవలకు గుర్తింపుగా ఈ అవార్డులు ఇవ్వడం అభినందనీయం. డాక్టర్ శ్వేతలాంటి యువ వైద్యులు మరిన్ని ఉన్నత స్థాయిలో







సేవలందించాలని కోరుకుంటున్నాం," అని శ్రీధర్ బాబు అన్నారు."మహిళలకు ఆదర్శంగా డాక్టర్ శ్వేత" %-% మంత్రి సీతక్క"మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. ముఖ్యంగా వైద్యరంగంలో డాక్టర్ శ్వేత లాంటి వారు యువతకు ప్రేరణగా నిలుస్తున్నారు. ఆమె సేవలు అభినందనీయం," అని సీతక్క పేర్కొన్నారు."మా బృందానికి ఇది ప్రోత్సాహకరం" %-% డాక్టర్ రామ్ రాజ్ డాక్టర్ శ్వేత అవార్డు విజేతగా నిలవడం లీమ్స్ హాస్పిటల్ కు గర్వకారణమని, ఇది వారి వైద్య బృందం అంకిత భావానికి గుర్తింపుగా భావిస్తున్నామని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్ తెలిపారు. "రోగులకు మానవతా ధోరణితో వైద్యం అందించడమే మా లక్ష్యం," అని చెప్పారు.రాజ్ న్యూస్ ప్రతీ ఏడాది వైద్యరంగంలో విశిష్ట సేవలందిస్తున్న వైద్యులను గుర్తించి పురస్కరించే కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈసారి అవార్డు గ్రహీతలలో డాక్టర్ శ్వేత ప్రత్యేక గుర్తింపు పొందారు.

---

# సైనికుడి కోసం మనమిచ్చే ఒక రక్తం బొట్టు.... దేశానికి మన భక్తిని చాటే ఓ చిహ్నం లాంటిది

**- మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ జన్మదిన సందర్భంగా పెద్ద సంఖ్యలో రక్తదానం చేసిన అభిమానులు**

**- షాద్ నగర్ పట్టణం రెడ్ రోజ్ ఫంక్షనల్ లో ఏర్పాటుచేసిన రక్త దాన శిబిరానికి అపూర్వ స్పందన**

**- దేశ సైనికుల కోసం స్వచ్ఛందంగా రక్తాన్ని దానం చేసిన యువకులు, నాయకులు**

**- రక్తదాతలను మనస్ఫూర్తిగా అభినందించిన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**

**- రక్తదాన శిబిర ఆవరణలో శత్రుదేశం కాల్పుల్లో వీరమరణం పొందిన అమర సైనికులకు నివాళులు అర్పించిన నేతలు**



**షాద్ నగర్ తెలంగాణ లెజెండ్ ప్రతినిధి :** మన దేశం కోసం, మనకోసం ప్రాణాలను అడ్డుపెట్టి శత్రుదేశంతో పోరాడుతున్న భారత సైనికులకు మనమందరం అండగా నిలిచే సమయం వచ్చిందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. తన జన్మదినం సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. 146 మంది స్వచ్ఛందంగా రక్తదానం ఇవ్వడం జరిగింది. శత్రు దేశమైన పాకిస్తాన్ ప్రభుత్వం కుట్ర పూరితతో, ఐక్యరాజ్యసమితి సైతం ఆదేశాలను సైతం లెక్కచేయకుండా, దేశ సరిహద్దు ప్రాంతాలలో కాల్పులకు పాల్పడుతూ అమాయక ప్రజల ప్రాణాలతో పాటు భారత సైనికుల ప్రాణాలను తీసుకోవడం అత్యంత బాధాకరమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మన సాయుధ దళాల పోరాటపటిమ తీరుతో దేశ ప్రజలు గర్విస్తున్నారని, ఇదే సమయంలో మనమందరం దేశానికి, దేశ సైనికులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. యుద్ధంలో పోరాడుతూ ఎంతోమంది సైనికులు తీవ్ర గాయాలపాలై, రక్తలేమితో ఇబ్బందులకు గురవుతారని, సైనికులకు అండగా నిలిచేందుకు అన్ని వర్గాల ప్రజలు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నా జన్మదినం సందర్భంగా పెద్ద సంఖ్యలో, స్వచ్ఛందంగా వివిధ గ్రామాల యువకులు, కార్యకర్తలు రక్తదానం చేయడం చాలా సంతోషకరమని అభిప్రాయపడ్డారు. దాతలు ఇచ్చే రక్తం దేశ సైనికుల కోసం వినియోగించేలా రక్తదాన శిబిర నిర్వాహకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఊహించిన దాని కంటే పెద్ద మొత్తంలో తమ రక్తాన్ని దానం చేసేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువకులు ముందుకు రావడం అభినందనీయమని, దాతల పనితీరు ఆదర్శనీయమని కొనియాడారు. ఈ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

---

# కార్యకర్తల క్షేమమే నా ధ్యేయం

**- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**

**- ఘనంగా దత్తాత్రేయ జన్మదిన వేడుకలు**

**బాలానగర్ తెలంగాణ లెజెండ్ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శ్రేయస్సు కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఈ మేరకు బాలనగర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి మెంబర్ నందమూని దత్తాత్రేయ జన్మదిన వేడుకలు రాజాపూర్ మండలంలోని బంగారం మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే అనిల్ రెడ్డి దత్తాత్రేయకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



పార్టీ కోసం శ్రమించి పనిచేసే కార్యకర్తలకు నాయకులకు పార్టీ తాను ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# గంజాయి విక్రయించే వారిని అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు



**బాలానగర్ తెలంగాణ లెజెండ్ ప్రతినిధి:** బాలనగర్ మండలం మోతిఘనపూర్ లో ధనరాజ్ అనే వ్యక్తి గంజాయి అమ్ముతున్నాడనే విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం ఉదయం ఎక్సైజ్ ఎస్ఐ నాగరాజు, సిబ్బంది మురళీమోహన్ హెడ్ కానిస్టేబులు, సిద్దార్థ కానిస్టేబుల్, జ్యోతి కానిస్టేబుల్, చంద్ర మౌళి కానిస్టేబుల్ ధనరాజ్ ఇంటిపై దాడి చేసి ఇంట్లో నిల్వ ఉంచిన 720 గ్రాముల గంజాయి నీ మరియు ఇంటి ముందు పార్క్ చేయబడిన హెూండా యాక్టివా వాహనంలో 40 గ్రాములు గంజాయి మొత్తం 760 గ్రాముల గంజాయి నీ మరియు హెూండా యాక్టివా ను , మూడు మొబైల్ ఫోన్లు , 385 ఖాళీ ప్యాకెట్లు , ఎలెక్ట్రానిక్ వెయిఫింగ్ మెషిన్ నీ స్వాధీనం పరచుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 1,20,000గా ఉంటుందని, ధనరాజు అనే వ్యక్తి 20,000 వేలకి కేజీ చొప్పున మొత్తిఘనపూర్ లోనే నివాసం ఉండే బిర్జు సింగ్ నుండి కొనుగోలు చేసి 4 గ్రాముల ప్యాకెట్లు గా తయారు చేసి ఒక్కో పాకెట్ ను 300 లకు మొత్తిఘనపూర్ సమీపం లోని పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు అమ్ముతూ సొమ్ముచేసుకుంటున్నాడని తెలిపారు. బిర్జు సింగ్ ని ఎక్సైజ్ అధికారులు అదుపులో తీసుకొని వీరిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యల నిమిత్తం కోర్టులో హాజరు పరచడం జరిగిందన్నారు.


---

# దేనికోసం,ఎవరికోసం అందాల పోటీలు?

**- విద్యార్థుల సమస్యలు పరిష్కారం చూపకుండా కార్యక్రమాలేలా?**

**- మిస్ వరల్డ్ పోటీలపై రంగారెడ్డి జిల్లా ఏఐఎస్ఎఫ్ సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్**

**షాద్ నగర్ తెలంగాణ లెజెండ్ ప్రతినిధి :** దేశం శత్రు దేశం అయినా పాకిస్తాన్ తో యుద్ధం చేస్తుంటే ఇక్కడ తెలంగాణ లో మాత్రం మిస్ వరల్డ్(అందాల)పోటీలను నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని రంగారెడ్డి జిల్లా ఏఐఎస్ఎఫ్ సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు తెలంగాణ లో విద్యార్థులు అనేక సమస్యలు,ఇబ్బందులు పడుతుంటే,ఇంకోవైపు దేశంలో పాకిస్తాన్ తో యుద్ధం చేస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ముఖ్యమంత్రి కి అందాల పోటీలు నిర్వహించాల్సిన అవసరం ఏంటని సూటిగా ప్రశ్నించారు.ఒకవైపు అభివృద్ధి కోసం నిధులు పుట్టడం లేదంటూనే మరోవైపు కోట్లు ఖర్చు చేసి అందాల పోటీలను నిర్వహించాల్సిన అవసరం ఎందుకని అన్నారు.అందాల పోటీల ద్వారా యువతకు,విద్యార్థులకు,ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారని మీడియా ద్వారా ప్రశ్నిస్తున్నారు.ఒకవైపు భారతదేశంలో పాకిస్తాన్ యుద్ధంలో వీర జవాన్లు ఆర్మీలో వీర మరణం పొందుతుంటే ఈ తెలంగాణ రాష్ట్రానికి అందాల పోటీ కావాల్సి వచ్చిందా అంటూ హెద్దెవా చేశారు.ఒకవైపు ఆర్మీ జవాన్లు దేశం కోసం యుద్ధం చేస్తుంటే ఈ తెలంగాణ రాష్ట్రంలో మిస్ వరల్డ్ అందాల పోటీ చేయడం చాలా సిగ్గుచేటని రాష్ట్ర ప్రభుత్వంపై అగ్రహాం వ్యక్తం చేశారు.భారతదేశంలో ఏం



జరుగుతుంది,తెలంగాణ రాష్ట్రంలో ఏం జరుగుతుంది ప్రజలారా కొంచెమైనా ఆలోచించండి అని అన్నారు.

---

# ఘనంగా దేగవత్ రవీందర్ జన్మదిన వేడుకలు

**- కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపిన డిసిఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, యువ నేత అభిమన్యు రెడ్డి**

**బాలానగర్ తెలంగాణ లెజెండ్ ప్రతినిధి :** బిఆర్ఎస్ పార్టీ నాయకులు దేగవత్ రవీందర్ జన్మదిన వేడుకలు శనివారం బాలనగర్ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడు అభిమన్యు రెడ్డి కేక్ తినిపించి రవీందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బాలనగర్ మండల మాజీ వైస్ ఎంపీపీ వెంకటాచారి, పార్టీ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు జరుపుల లక్ష్మణ్ నాయక్, గోపాల్ రెడ్డి, జగన్ నాయక్, హరికిషన్ నాయక్, తదితరులు రవీందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తన జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి ఆదరాభిమానించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



---

# పాకిస్తాన్ ఆర్మీకి చుక్కలు చేపిస్తున్న బీఎల్ఏ



**లాహోర్ :** భారతదేశంతో తూర్పు సరిహద్దులో ఉద్రిక్తత మధ్య, పాకిస్తాన్ ఇప్పుడు పశ్చిమ సరిహద్దులో కూడా తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. బలూచిస్తాన్‌లో స్వాతంత్ర్యం కోరుతూ బలూచ్ తిరుగుబాటుదారులు పాకిస్తాన్ భద్రతా దళాలపై దాడులను ముమ్మరం చేశారు. బలూచిస్తాన్‌లోని ఐదు చోట్ల యోధులు పాకిస్తాన్ సైన్యంపై మెరుపు దాడి చేశారు. పాక్ ఆర్మీ స్థావరాలలో క్వెట్టా, ఉతల్, సోహబత్‌పూర్, పంజ్‌గుర్ ఉన్నాయి. మీడియా కథనాల ప్రకారం, కనీసం మూడు ప్రధాన సాయుధ బలూచ్ గ్రూపులు ప్రావిన్స్‌లోని అనేక ప్రాంతాలపై నియంత్రణను ప్రకటించుకున్నాయి. రెండు రోజులుగా బలూచిస్తాన్‌లో పాకిస్తాన్ సైన్యం, తిరుగుబాటు గ్రూపుల మధ్య జరిగిన ఘర్షణల సందర్భంగా అనేక పేలుళ్లు, కాల్పుల సంఘటనలు సంభవించాయి. సోషల్ మీడియాలో షేర్ అవుతున్న చిత్రాలు, వీడియోలలో, పాకిస్తాన్ జాతీయ జెండాను తొలగించి, బలూచ్ జెండాను చాలా చోట్ల ఎగురవేశారు, బలూచ్ తిరుగుబాటుదారులు క్వెట్టాలో ఫైజాబాద్ ప్రాంతంలో పాకిస్తాన్ ఆర్మీ కాన్వాయ్‌పై దాడి చేయగా, సిబిలోని ఆర్మీ క్యాంప్‌పై గ్రెనేడ్‌లతో దాడి చేశారు. గురువారం నాడు, క్వెట్టాలో నాలుగు వేర్వేరు ప్రదేశాలలో గుర్తు తెలియని సాయుధ దుండగులు దాడులు చేశారు.బలూచిస్తాన్ స్థానిక మీడియా కథనాల ప్రకారం.. 'రేడియో జ్రుంబేష్ ఇంగ్లీష్' ప్రకారం, బలూచ్ లిబరేషన్ ఆర్మీ పాకిస్తాన్ దళాలు, వారి మిత్రదేశాలను లక్ష్యంగా చేసుకుని కెచ్, మస్తుంగ్, కాచిలలో కనీసం ఆరు మెరుపు దాడులు నిర్వహించింది. ఈ మేరకు బలూచ్ రచయిత మీర్ యార్ బలూచ్ సోషల్ మీడియా చీ ఖాతాలో పేర్కొన్నారు. బలూచ్ ప్రజలు ఇప్పుడు తమ సొంత జెండాలను ఎగురవేసి పాకిస్తాన్ జెండాలను తొలగిస్తున్నారన్నారు. ప్రపంచం తమ దౌత్య కార్యకలాపాలను పాకిస్తాన్ నుండి ఉపసంహరించుకుని స్వతంత్ర బలూచిస్తాన్‌కు తరలించాల్సిన సమయం ఆసన్నమైందని మీర్ యార్ బలూచ్ పేర్కొన్నారు.

---

# కల్లు రవాణాపై ఆంక్షలేమి లేవు

**నల్గొండ :** తెలంగాణ సంస్కృతిలో కల్లు ఒక భాగం. చాలా మంది తాటి, ఈత కల్లును ఇష్టంగా తాగుతుంటారు. కొందరు దాన్ని వ్యసనం అంటే.. మరికొందరు అలవాటు పడిన ఓ సాంప్రదాయం అంటుంటారు. ప్రకృతి ప్రసాదించిన అమృతమని చెబుతుంటారు. పట్టణాల్లో నివసించేవారు సైతం పల్లెటూళ్ల నుంచి వచ్చే తమ బంధువులు, స్నేహితుల ద్వారా కల్లును తెప్పించుకుంటుంటారు. అయితే ఇలా తీసుకొచ్చే క్రమంలో కొన్నిసార్లు ఇబ్బందులు తలెత్తుతాయి. ప్రైవేట్ వెహికల్స్‌లో అయితే ఓకే కానీ.. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ అయిన ఆర్టీసీ బస్సుల్లో కల్లును తీసుకెళ్లొచ్చా..? ఇదే విషయంపై ఓ మహిళ యవ్వారం చర్చకు దారి తీసింది.నల్గొండ జిల్లా కట్టంగూరుకు చెందిన ఓ మహిళ కల్లు బాటిళ్లతో నల్గొండ బస్సు ఎక్కింది. అది గమనించిన డ్రైవర్, కండక్టర్ బస్సులోకి కల్లు తీసుకురాకూడదని చెప్రారు. కల్లు బాటిళ్లు తీసుకెళ్లకూడదంటూ ఆమెను మధ్యలోనే దింపేశారు. దీంతో సదరు మహిళ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏకంగా ఆ బస్సుకు అడ్డుగా నిలబడి నిరసన వ్యక్తం చేసింది. ఇది తమ ఊరిలో చేసే



సాంప్రదాయమని.. పుట్టిన రోజు సందర్భంగా కల్లు తీసుకెళ్తున్నానని వెల్లడించింది. కల్లు తీసుకెళ్తుంటే.. నువ్వెవ్వరు నన్ను ఆపేదంటూ కాసేపు హల్‌చల్ చేసింది.సమాచారం తెలుసుకున్న ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆమెను శాంత పరిచారు.

# ఎకరం భూమి 95 లక్షలు



**వరంగల్ :** వరంగల్ మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణ ప్రాజెక్టు ఊహించిన దానికంటే ఎక్కువ సమయం తీసుకుంటోంది. దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉన్న ఈ విమానాశ్రయానికి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలన్న ప్రభుత్వ సంకల్పానికి భూసేకరణ అతిపెద్ద అవరోధంగా నిలిచింది. అయితే.. ఇప్పుడు ఆ అడ్డంకి తొలగిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ సత్యశారద నేతృత్వంలోని అధికారుల బృందం గత కొద్ది రోజులుగా భూములు కోల్పోతున్న రైతులు, నిర్వాసితులతో జరిపిన నిరంతర చర్చలు ఫలించాయి. ఎట్టకేలకు తమ భూములను విమానాశ్రయ అభివృద్ధికి ఇవ్వడానికి రైతులు సానుకూలంగా స్పందించడం శుభపరిణామం.వరంగల్ నగరానికి అత్యంత సమీపంలో మామునూరు విమానాశ్రయం ఉ ఒడటంతో ఇక్కడి భూములకు మంచి విలువ ఉంది. అందుకే రైతులు తమకు మెరుగైన నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నిర్వాసిత గ్రామాలైన ఖిలా వరంగల్ మండలంలోని నక్కలపల్లి, సంగెం మండలంలోని గుంటూరుపల్లి, గాడిపల్లిలో రెవెన్యూ అధికారులు ఇప్పటికే భూముల వివరాల సర్వేను పూర్తి చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా.. భూముల హద్దులు గుర్తించడం.. వాటి యాజమాన్య హక్కులను నిర్ధారించడం వంటి పనులు జరిగాయివరంగల్ ఎయిర్‌పోర్టు ఆలస్యానికి కారణం వారే: కేంద్రమంత్రి రామ్మోహన్ప్రస్తుతం మామునూరు విమానాశ్రయంలో భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ (ఏఏఐ) ఆధీనంలో 696.14 ఎకరాల భూమి ఉంది. విమానాశ్రయాన్ని విస్తరించేందుకు అధికారులు అదనంగా 136 మంది రైతుల నుండి మరో 253 ఎకరాల భూమిని సేకరిస్తున్నారు. ఈ భూసేకరణ కోసం గత సంవత్సరమే రాష్ట్ర ప్రభుత్వం రూ. 205 కోట్లను విడుదల చేసింది. భూసేకరణ ప్రక్రియ ఒక కొలిక్కి రాగానే విమానాశ్రయ అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు కేంద్ర విమానయాన శాఖ కూడా ఇప్పటికే రూ. 450 కోట్లు కేటాయించింది. భూసేకరణ పూర్తయిన విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలియజేయగానే, ఏఏఐ విమానాశ్రయ విస్తరణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించనుంది.నిర్వాసితులకు చెల్లించే నష్టపరిహారం విషయంలో అధికారులు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులకు గతంలో చెల్లించిన పరిహారం మరియు ఇతర సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత.. నిర్వాసితులకు జనరల్ అవార్డు ప్రకారం ఎకరాకు రూ. 65 లక్షల చొప్పున ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే.. జిల్లా కలెక్టర్‌కు ఉన్న విచక్షణాధికారాలను ఉపయోగించి ఈ జనరల్ అవార్డుకు మరో 50 శాతం వరకు పెంచి ఇచ్చే అవకాశం కూడా ఉ ంది. ఒకవేళ ఇది నిజమైతే.. నిర్వాసితులకు ఎకరాకు దాదాపు రూ. 95 లక్షల వరకు నష్టపరిహారం అందే అవకాశం ఉంది. ఒకవేళ ఇంత భారీ మొత్తం పరిహారం చెల్లిస్తే.. రాష్ట్రంలో ఇప్పటివరకు భూమి కోల్పోయిన నిర్వాసితులకు ఇచ్చిన అత్యధిక మొత్తం ఇదే అవుతుంది.

# హరీష్ నోట... చంద్రబాబు మాట...టీడీపీ బాధ్యతలా



**మెదక్ :** ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణపై దృష్టి పెట్టారా? టిడిపిని బలోపేతం చేయాలని చూస్తున్నారా? టిడిపి రాష్ట్ర పగ్గాలు సమర్ధవంతమైన నేతకు అప్పగించాలని భావిస్తున్నారా? ఇప్పటికే ఆ నేత దొరికారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఏపీలో మాదిరిగా తెలంగాణలో సైతం బిజెపితో జతకట్టాలని చంద్రబాబు చూస్తున్నారు. అంతకుముందు సరైన నేతకు టిడిపి పగ్గాలు అప్పగించాలని భావిస్తున్నారు. గత కొద్దిరోజులుగా చేస్తున్న కసరత్తు తుది దశకు చేరుకుంది. కొద్ది రోజుల్లో టిడిపి రాష్ట్ర పగ్గాలు ఓ నేతకు అప్పగిస్తారని తెగ ప్రచారం నడుస్తోంది.2023 తెలంగాణఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు. కాసాని జ్ఞానేశ్వర్ కు టిడిపి రాష్ట్ర పగ్గాలు అప్పగించారు చంద్రబాబు. ఆయన చాలా క్రియాశీలకంగా వ్యవహరించారు. పార్టీ కార్యక్రమాలను కూడా పెంచారు. అయితే ఇంతలో అప్పటి జగన్ సర్కార్ చంద్రబాబును అరెస్టు చేసింది. 52 రోజులపాటు రిమాండ్ ఖైదీగా చంద్రబాబు జైలులోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఆ సమయంలోనే తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరగడంతో.. టిడిపి పోటీకి దూరంగా ఉండి పోవాల్సి వచ్చింది. అయితే ఆ నిర్ణయంతో మనస్థాపానికి గురైన కాసాని జ్ఞానేశ్వర్ తెలుగుదేశం పార్టీకి గుడ్ బై చెప్పారు. కెసిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పటినుంచి తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది. దాని భర్తీపై చంద్రబాబు ఎప్పటికప్పుడు ఫోకస్ చేసినా.. నియామకం మాత్రం చేపట్ట లేకపోయారు.అయితే ఇటీవల చాలా రకాల పేర్లు తెరపైకి వచ్చాయి. నందమూరి సుహాసిని, అరవింద్ కుమార్ గౌడ్.. ఇలా చాలామంది ప్రముఖుల పేర్లు వినిపించాయి. అయితే ఇప్పుడు మాజీ మంత్రి హరీష్ కుమార్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. బి ఆర్ఎస్ కు చెందిన హరీష్ రావు పార్టీ పై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని.. అందుకే పార్టీ మారతారని.. తెలుగుదేశం పార్టీ పగ్గాలు అందిస్తే తీసుకుంటారని తెలంగాణలో కొత్త టాక్ మొదలైంది. అందుకు తగ్గట్టుగానే హరీష్ రావు ఇటీవల చంద్రబాబును పొగుడుతున్నారు. చాలా వేదికల వద్ద చంద్రబాబు గొప్పతనం ప్రస్తావిస్తున్నారు. దీంతో హరీష్ రావు తెలుగుదేశం పార్టీలో చేరడం ఖాయమని ఒక ప్రచారం అయితే మాత్రం జరుగుతోంది. తొలు త హరీష్ కుమార్ బిజెపిలోకి వెళ్తారని టాక్ నడిచింది. కానీ అక్కడకు వెళ్తే సాధారణ గౌరవం మాత్రమే దక్కుతుందని.. టిడిపిలోకి వెళ్తే నాయకత్వ బాధ్యతలు ఇస్తారని ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.ఇటీవల బిఆర్ఎస్ ఆవిర్భావ సభ జరిగిన సంగతి తెలిసిందే. కానీ అక్కడ హరీష్ రావుకు ఆశించిన స్థాయిలో గుర్తింపు దక్కలేదు. కనీసం ప్రాంగణంలో హరీష్ రావు ఫోటో కూడా ఏర్పాటు చేయలేదు. ఒకప్పుడు పార్టీలో ట్రబుల్ షూటర్ గా ఉంటూ.. కెసిఆర్ కు అండగా ఉండేవారు హరీష్ రావు. కానీ క్రమేపి కేటీఆర్ ప్రాముఖ్యత పెరుగుతోంది. మరోవైపు టిఆర్ఎస్ పరిస్థితి కూడా మెరుగుపడడం లేదు. వచ్చే ఎన్నికల్లో బిజెపి వైపు ప్రజలు మొగ్గు చూపే అవకాశం ఉంది. ఏపీలో పొత్తు వర్కౌట్ కావడంతో బిజెపి తెలంగాణలో సైతం తెలుగుదేశం పార్టీతో జతకట్టే అవకాశం ఉంది. ఇటువంటి సమయంలో టిడిపిలో చేరితే రాష్ట్ర పగ్గాలు అందుకోవచ్చు. బిజెపితో కలిపి అధికారాన్ని పంచుకోవచ్చు. అందుకే హరీష్ రావు టిడిపి వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. మరి ఈ ప్రచారంలో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# అంగన్వాడీలలో, ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచాలి

## -బడిబాట, అంగన్వాడి బాట నిర్వహించాలి

## -10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

## -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ :** రానున్న విద్యా సంవత్సరంలో అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అంగన్వాడీల్లో, ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లపెంపు, పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు తదితర అంశాలపై ఐసిడిఎస్, విద్యాశాఖ సమన్వయ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి బాట నిర్వహించి ఆరు సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడీలో చేర్పించాలని ఆదేశించారు. అంగన్వాడి సేవలను, నూతన సిలబస్ ద్వారా ఇస్తున్న ప్రత్యేక బోధనను గురించి తల్లిదండ్రులకు తెలియజేస్తూ నమోదును పెంచాలని అన్నారు. అంగన్వాడీలో ప్రీస్కూల్ పూర్తి చేసిన పిల్లలందరి జాబితా మండల విద్యాధికారులకు సమర్పించాలని సూచించారు. ఈ జాబితాలో ఉన్న పిల్లలందరూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరేలా ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ప్రైవేటు భవనాల్లోని అంగన్వాడీ కేంద్రాలన్నీ స్థానిక ప్రభుత్వ పాఠశాలలకు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలకు మార్చాలని ఆదేశించారు. ఇప్పటికే మార్చాల్సిన అంగన్వాడి కేంద్రాలను గుర్తించామని, ప్రభుత్వ భవనాల్లో ఈ కేంద్రాలకు కావలసిన వసతులు సమకూరుస్తామని అన్నారు. 2015 నుండి 2023 వరకు పదో తరగతి ఫెయిల్ అయి చదువు ఆపేసిన విద్యార్థులందరినీ గుర్తించి వచ్చే సంవత్సరం వారు 10వ తరగతిలో ఉ త్తీర్ణులైయ్యేలా అవగాహన కల్పించాలని మండల విద్యాధికాలను కలెక్టర్ ఆదేశించారు. ఈ ఏడాది పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులందరూ వచ్చే జూన్ నెలలో సప్లిమెంటరీ రాసి ఉత్తీర్ణులు అయ్యేలా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ మండల విద్యాధికారులు ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను సందర్శించాలని ఆదేశించారు. అక్కడ మౌలిక వసతుల కల్పనకు గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. సమ్మర్ క్యాంపులను పరిశీలించాలని, బడిబాటపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో డిటిడిఓ పవన్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, సిడిపిఓలు సబితా, శ్రీమతి, నర్సింగారాణి, సుగుణ, మండల విద్యాధికారులు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# మహిమ నిత్యులు శ్రీ శ్రీ జగద్గురు ఖాదర్ లింగ స్వామి

## -భక్తీ శ్రద్ధలతో జగద్గురు ఖాదర్ లింగ స్వామి శనివారం గంధం వేడుకలు

## -కౌతాళం లో ఆదివారం ఉరుసు ఉత్సవాలు

**కౌతాళం :** కొలిచేవారికి ఆరాధ్యదైవమైన మహిమాన్వితులు శ్రీ శ్రీ జగద్గురు ఖాదర్ లింగ స్వామి అని మత సామరస్యానికి ప్రతీక నిలిచిన ఆరాధ్య దైవమని భక్తులు కొలిచిన వారికి ఎన్నో మహిమలు చూపిస్తూ ఆరాధ్య దైవం గా నిలిచిన శ్రీ శ్రీ జగద్గురు ఖాదర్ లింగ స్వామి అని దర్గా ధర్మ కర్త పదకొండవ ధర్మకర్త పెద్ద మున్న పాష తెలిపారు. వారు మాట్లాడుతూ శనివారం ఉదయం 3 గంటల నుంచి గంధం వేడుకలు ప్రారంభమవుతాయని ప్రతి ఒక్కరు గంధం వేడుకలు పాల్గొని శ్రీ శ్రీ జగద్గురు ఖాదర్ లింగ స్వామిని దర్శించుకుని స్వామి వారిని స్మరిస్తూ గంధం తీసుకోని వెళ్లాలని కోరారు. ఈ ఉ త్సవాల సందర్భంగా దర్గా ను రంగు రంగుల తో విద్యుత్ దీపాలతో అలరించారు. స్వామి వారి సమాధి ని పన్నీటి నీటితో కడిగి నూతన వస్త్రములు తొడిగి పూలమాలలతో అలరించారు. ఎన్నో మహిమలు గల జగద్గురు ఖాదర్ లింగ స్వామి లింగాయతులు ఆరాధ్య దైవం గా నిలిచిన శివలింగం ను ధరించి వారికి ఆదర్శంగా నిలిచారు. పరిసర ప్రాంతాలను ఆదర్శంగా తీసుకొని ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎన్నో మహిమలు కులమతాలకు అతీతంగా ప్రజలకు చూపించారు. ప్రతి ఒక్కరూ ఈ ఉత్సవాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. స్వామివారి 321 ఉరుసు వేడుకలు ప్రజలు వేల సంఖ్యలో పాల్గొంటారని వారం రోజులపాటు జరిగే కార్యక్రమంలో భక్తులు ఆంధ్ర కర్ణాటక తెలంగాణ ,మహారాష్ట్ర గుజరాత్, భారీగా పాల్గొంటారు. ఈ వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారు. ప్రజలు వారి మహిమలకు ఆకర్షితులై వారి దగ్గర శిష్యులుగా చేరి సేవలు చేసుకున్నరు.మండల కేంద్రం కౌతాళం స్థానిక బావిలో లింగాన్ని వేసి తన మహిమలతో బావిలో నుంచి లింగాన్ని బయటికి రప్పించి తానే ఆ లింగాన్ని దరించారని ప్రజలు, భక్తులు కథలు, కథలు గా చెబుతారు. ప్రతి యేటా జన్మదిన వేడుకల సందర్భంగా గ్రామంలోని పురవీధుల్లో స్వామి వారి చిత్రపటాన్ని ఊరేగింపు నిర్వహిస్తున్నారు.ఈ ఉత్సవాల్లో రంగుల రంగుల బొమ్మలు అంగళ్ళు, మిఠాయి దుకాణాలు అలరించనున్నాయి.

# ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భద్రత ఏర్పాట్ల పై సమీక్షా సమావేశం...

## -అన్ని శాఖల సమన్వయంతో... యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి.:

## -పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.



**రామగుండం :** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అధ్యక్షతన రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జిల్లా పరిధిలోని సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్, ప్రధానమైన ఇండస్ట్రియల్ సంస్థల అధికారులు, భద్రతాధికారులు మరియు రామగుండం కమిషనరేట్ పరిధిలోని డిసిపిలు ఏసిపిలతో భద్రతా పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించడంతోపాటు ప్రధాన మైన సంస్థల ప్రాంతాల్లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ రక్షణ వ్యవస్థ, భద్రతా వ్యవస్థను కట్టదిట్టం చేయాలని అధికారులకు పోలీస్ కమిషనర్ ఆదేశించారు.రామగుండం కమిషనరేట్ ప్రాంత రక్షణ పరంగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ అన్ని శాఖల యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. అని ఇండస్ట్రీయల్ సంస్థల వద్ద భద్రతను పెంచాలి. అత్యవసర సర్వీసులు అందించే విభాగాల ఉద్యోగులు, అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసి, నిరంతర నిఘా, పర్యవేక్షణ చేపట్టాలని సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెంటనే అమలు చేయడానికి చర్యలు అన్ని భద్రత విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమిషనరేట్ పరిధిలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్., పెద్దపెల్లి డిసిపి కర్ణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, సుధేష్ జంకర్ సి ఐ ఎస్ ఏ సర్వర్ సిఐఎస్ఎఫ్ కమాండెంట్, రాజు రాజు, డివై కమాండెంట్,చందన్ కుమార్ సమత ఎన్టిపిసి ఈడి లలిత్ కుమార్ ఆర్ జి వన్ జీఎం, రాముడు జిఎం. ఆర్ జి -2, ఎం సుదర్శన్ రావు ఆర్ జి త్రీ జి ఎం, ఎం శ్రీనివాస్ జి ఎం శ్రీరాంపూర్, ఉదయ్ ఆర్ ఎఫ్ సి ఎల్ సి జి ఎం., సోమనాథ్ సంక డిజిఎం హెచ్ఆర్ ఎన్ టి పి సి, భగవాన్ రెడ్డి మంచిర్యాల్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, అనిల్ కుమార్ పెద్దపల్లి డిస్టిక్ ఫైర్ ఆఫీసర్,బి. రాంబాబు ఏ ఈ ఈ పార్వతీ పంప్ హౌస్, రాకేష్ రెడ్డి, రామగుండం, రవి రాజ్ ఐఓసీఎల్ రామగుండం, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏసిపిఎం రమేష్ మంచిర్యాల ఐఎఫ్ఎస్సి జైపూర్ ఏసిపి ఆర్ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, అధికారులు, సింగరేణి ఎన్ టి పి సి, ఆర్ ఎఫ్ సి ఎల్, తదితర సంస్థల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిది నెలల క్రితమే వివాహం.. విషాదంలో శ్రీధర్ కుటుంబం




**కామారెడ్డి, :**కర్రెగుట్ట తండాలో జరిగి ల్యాండ్ మైన్ పేలుడులో కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రానికి చెందిన గ్రౌహౌండ్స్ కానిస్టేబుల్ వడ్ల శ్రీధర్ (26) మృతి చెందాడు. శ్రీధర్ మరణవార్త తెలిసి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. శ్రీధర్ మృతితో కుటుంబంలో, గ్రామంలో విషాధ ఛాయలు అలముకున్నాయి. నాలుగు సంవత్సరాల క్రితమే శ్రీధర్ ఉద్యోగంలో చేరాడు. శ్రీధర్‌కు తొమ్మిది నెలల క్రితమే శ్రీవాణితో వివాహం జరిగింది. ఇంతలోనే ఈ ఘటన జరగడంతో గ్రామంలో ప్రతీఒక్కరు కంటతడి పెడుతున్న పరిస్థితి.కాగా.. ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు, లంకపల్లి అడవుల్లో తెలంగాణ గ్రేహౌండ్స్ పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ పేలింది. ఈ పేలుడులో ముగ్గురు గ్రేహౌండ్స్ పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. ఈనెల 7న కూంబింగ్ కోసం పోలీసులు వెళ్లగా నిన్న తెల్లవారుజామున ఈ పేలుడు సంభవించింది. తెలంగాణకు చెందిన ముగ్గురు గ్రౌహౌండ్స్ పోలీసులు అక్కడికక్కడే మృతి చెందారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌కు చెందిన సందీప్, రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌కు చెందిన పవన్ కళ్యాణ్, కామారెడ్డి జిల్లా పాల్వంచకు చెందిన శ్రీధర్ ఐఈడీ పేలుడులో ప్రాణాలు కోల్పోయారు. వెంటనే మృతదేహాలను ప్రత్యేక హెలికాప్టర్‌లో ములుగుకు తరలించి.. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.ఈ కాల్పుల్లో ఆర్ఎస్సై రణధీర్ గాయపడగా.. ఆయనను కూడా వెంటనే హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందజేస్తున్నారు. మరణించిన కానిస్టేబుళ్ల మృతదేహాలకు పోస్టుమార్టం అనంతరం హనుమకొండ హెడ్‌క్వార్టర్స్‌కు తరలించారు

# శంషాబాద్ విమానాశ్రయంలో భద్రత కట్టుదిట్టం

**రంగారెడ్డి :** హైదరాబాద్ శంషాబాద్ అంతర్జా తీయ విమానాశ్రయంలో అధికా రు లు భద్రతను కట్టుదిట్టం చేశారు. సీఐఎస్ఎఫ్ బలగాల పర్యవేక్షణను పెంచారు. 24 గంటల పాటు డేగ కళ్లతో ఎయిర్పోర్టుకి భద్రత కల్పి స్తున్నారు. స్థానిక శాంతి భద్రతల విభాగం, ఇంటెలి జెన్స్,ఎస్బీ పోలీ సుల సమన్వయంతో విమానాశ్ర యానికి భద్రత కల్పించారు. ఎయిర్పోర్టు చుట్టూ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవే క్షిస్తు న్నారు.ప్రయాణికులు 3 గంటల ముందే విమానాశ్రయానికి చేరుకోవాలని అధికా రులు సూచించారు.పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ప్రయాణికుల ను అధికా రులు క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నా రు.శంషాబాద్ విమానాశ్రయం నుం చి జోధ్పుర్, శ్రీనగర్, అమృత్సర్, చండీగఢ్, రాజ్కోట్ వెళ్లే విమాన సర్వీసులను రద్దు చేశారు. మరో వైపు శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. విమానాశ్ర యంలో బాంబు పెట్టిన ట్లు మెయిల్ ద్వారా సమాచారం అందింది. అప్రమత్త మైన పోలీసు లు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది డాగ్, బాంబ్ స్క్వాడ్తో విమానాశ్రయం లో తనిఖీలు చేపట్టింది. ఈ ఘటన అనంతరం భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

తెలంగాణ లెజెండ్

## సంపాదకీయం

ఆదివారం, మే 11, 2025

# సాంకేతిక రంగ విజయాలు

భారతదేశంలో జాతీయ సాంకేతిక దినోత్సవం (జాతీయ సాంకేతిక పరిజ్ఞాన దినోత్సవం) ప్రతి సంవత్సరం మే 11న భారతదేశ సాంకేతిక పురోగతికి సూచకంగా నిర్వహించ బడుతుంది. భారతదేశం 1944 లో సొంత అణు కార్యక్రమాన్ని ప్రారంభించింది. క్రమానుగత పరిశోధన, ఆవిష్కరణల ద్వారా దేశంలో మొట్టమొదటి అణు పరీక్షలను 1974లో నిర్వహించారు. ఆ తర్వాత చాలా కాలానికి అంటే సుమారు 24 ఏళ్ల తర్వాత రెండవ అణు పరీక్షలు జరిగాయి. భారత సైన్యం 1998, మే 11న రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలో రెండవ అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించారు. దీన్నే పోఖ్రాన్–×× (ఐదు న్యూక్లియర్ బాంబుల విస్ఫోటనాల పరీక్షల వరుస) అంటారు. అప్పటి ఏరోస్పేస్ ఇంజనీర్ డా.అబ్దుల్ కలాం నిర్వహించిన మన మొదటి దేశీయ విమానం హంస–3 పరీక్షలు, త్రిశూల్ క్షిపణులు, ఆపరేషన్లు విజయ వంతంగా పరీక్షించబడ్డాయి. ఈ విజయానికి గుర్తుగా భారత దేశాన్ని అణు దేశంగా ప్రకటించడమే కాకుండా మే 11వ తేదీని జాతీయ సాంకేతిక దినోత్సవంగా ప్రకటించి, అధికారికంగా సంతకం చేశారు. అలా జాతీయ సాంకేతిక దినం(టెక్నాలజీ డే)గా జరుపుకుంటున్నారు. అణుశాస్త్ర మరియు సాంకేతిక పరిజ్ఞానంలో అభివృద్ధి చెందిన దేశంగా మన దేశానికి గుర్తింపు తేవడంలో రాజా రామన్న పాత్ర అద్వితీయం. భారత దేశం శాస్త్ర, సాంకేతిక రంగాలలో సంచలన విజయాలు సాధించడంలో, అద్భుతమైన ప్రగతిని సాధించడంలో కీలకపాత్ర వహించిన వారిలో డాక్టర్ రాజారామన్న ఒకరు. భారతదేశం అణుబాంబును తయారు చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. ఇందిరా గాంధీ హయాంలో భారత దేశం 1974 మే 18 తేదీన జరిపిన అణు పరీక్ష అప్పట్లో ఒక సంచలనం. దాని వెనక రామన్న కృషి అసమానం. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు భారత దేశపు మొట్టమొదటి భూగర్భ అణు పేలుడులో రాజా రామన్న కీలక పాత్ర పోషించారు. అణు పేలుడు పరికరం తయారీకి వెళ్ళే వివిధ విభాగాలలో నైపుణ్యం ఉన్న అనేక బృందాలను ఆయన కలిసి తీసుకు వచ్చారు. రాజస్థాన్ ఎడారిలో పోఖ్రాన్ వద్ద జరిపిన ఈ అణు పరీక్ష ఫలితంగా అమెరికా, యూరోపియన్ దేశాలు ఇండియాపై ఆంక్షలు విధించాయి. ఇండియా పట్ల అణు అంటరాని తనాన్ని పాటించాయి. తాము ఒక పక్క అణ్వస్త్రాలను గుట్టలుగా పేర్చుకుంటూనే ఇండియా లాంటి మూడో ప్రపంచ దేశాలు అణ్వస్త్రాలు సమకూర్చు కోవడానికి వీలు లేదని శాసించాయి. భారత దేశ మొట్ట మొదటి అణు బాంబు నిర్మాణం దేశంలో కూడా రహస్యంగానే సాగింది. బాంబు రూపకల్పన, నిర్మాణం, పరీక్షలలో పాల్గొన్న రాజా రామన్న, పికె అయ్యంగార్, రాజగోపాల చిదంబరం, ఇతరుల నేతృత్వంలో 75 మంది శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల బృందం 1967 నుండి 1974 వరకు దీనిపై పనిచేసింది. 75 మంది శాస్త్రవేత్తలకు (బార్క్ అధిపతి రాజా రామన్న నాయకుడు) తప్ప భారత మంత్రులకు ఎవరికీ బాంబు నిర్మాణం అవుతున్న సంగతి తెలియదు. శాస్త్రవేత్తలు కాకుండా భారత ప్రధాని ఇందిరాగాంధి, ఆమె సలహాదారు మరియు అప్పటి మాజీ ప్రిన్సిపల్ కార్యదర్శి పి.ఎన్.హక్సర్, అప్పటి ప్రిన్సిపల్ కార్యదర్శి డి.పి.ధర్ లకు తప్ప రక్షణ మంత్రికి కూడా బాంబు సంగతి తెలియదు. 1972 సెప్టెంబరులో బార్క్ సందర్శించిన ఇందిర నోటిమాటతో బాంబు నిర్మాణానికి, పరీక్షకు ఆదేశాలు ఇచ్చారని భావించ బడింది. 1997లో డాక్టర్ రాజా రామన్న స్వయంగా పోఖ్రాన్ లో పేల్చింది అణు బాంబే అని చెప్పేవరకూ అధికారికంగా దాని గురించి తెలియక పోవడం గమనార్హం. ఇక 1998 మే 11న పోఖ్రాన్–×× పరీక్షల్లో ఐదు విస్ఫోటనాలు జరిగాయి, మొదటిది ఫ్యూజన్ బాంబు కాగా మిగిలినవన్నీ ఫిషన్ బాంబులు (అణువిచ్ఛిత్తి బాంబులు). ఆపరేషన్ శక్తి పేరిట ఒక ఫ్యూజన్ బాంబు, రెండు ఫిషన్ బాంబుల విస్ఫోటనంతో పరీక్షలు 1998 మే 11న ప్రారంభ మయ్యాయి. 1998 మే 13న అదనంగా మరో రెండు ఫిషన్ బాంబులు కూడా విస్ఫోటనం చేశారు. కొద్దిసేపటికి ఆనాటి భారత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి ఆధ్వర్యంలోని భారత ప్రభుత్వం ఒక పత్రికా సమావేశం నిర్వహించి భారతదేశం పూర్తి–స్థాయి అణ్వస్త్ర దేశమని ప్రకటించింది. ఈ పరీక్షల కారణంగా తర్వాత జపాన్, అమెరికా సంయుక్త రాష్ట్రాలు సహా పలు ప్రధాన దేశాలు భారతదేశంపై రకరకాల ఆంక్షలు విధించాయి. అలా భారత దేశం విజ్ఞాన శాస్త్ర మేధావుల అకుంఠిత కార్యదీక్ష అంకితభావం అన్నిటికీ మించి చిత్తశుద్ధితో చేసిన కృషి వల్ల శాస్త్ర సాంకేతిక రంగాల్లో గణనీయ అభివృద్ధి సాధించగలిగింది. నాటి రాతియుగం నుంచి నేటి రాకెట్ యుగం వరకు జరిగిన మానవ అభివృద్ధి పరిణామ క్రమంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన క్రమాభివృద్ధిదే కీలక పాత్ర. నేడు శాస్త్ర సాంకేతిక రంగమే ప్రపంచాన్ని శాసిస్తున్నది. అభివృద్ధి అంతా సైన్స్ పైనే ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక విద్యా రంగంలో ...విషయ ప్రాధాన్యం నుంచి ఉత్పత్తి ప్రధాన విద్య దిశగా మార్పు చోటుచేసు కుంటోంది. ఇటీవలి కాలంలో భారత్‌లో సాంకేతిక విద్యా సంబంధ కళాశాలల సంఖ్య శరవేగంగా పెరిగింది. ఐఐటీలు, మరికొన్ని ప్రతిష్ఠాత్మక సంస్థలు మినహా దేశంలోని అత్యధిక శాతం ప్రైవేటు సాంకేతిక కళాశాలలు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించలేకపోతున్నాయి. పలక బలపం పెన్ను పెన్సిల్ బ్లాక్ బోర్డ్ కనుమరుగు అవుతూ, పాఠ్యపుస్తకాల స్థానంలో ఈబుక్స్, టాబ్ ల ద్వారా విద్యాబోధన జరుగుతున్న నేటి విద్యా వ్యవస్థలో, సాంకేతికత వలన అందరికి అందుబాటులోకి వచ్చింది. చెప్పేవారు ఉంటే, ఏ సమయంలోనైనా ఆన్ లైన్ ద్వారా విద్య అభ్యసించ వచ్చు. అయితే సమకాలీన, సమాజ పరిస్థితులకు అనుగుణంగా బహుళ అంశాల సమన్వయ కూర్పుతో కూడిన సెలబస్, విద్య అనివార్యంగా మారింది. నేర్చుకునే విద్యలో నాణ్యత ఉండాలి.

# పాత్రలలో మాధవపెద్ది స్వరం పరకాయ ప్రవేశం



"వివాహ భోజనంబు వింతైన వంటకంబు, వియ్యాల వారి విందు, ఒహ్హోహ్హో నాకే ముందు" అనే అలనాటి మల్టీ స్టారర్ చిత్రరాజం మాయా బజార్ చిత్రంలోని పాటను విను తెలుగు వారుండరంటే అతిశయోక్తి కాదేమో. ఆ పాట గుర్తుకు రాగానే వెను వెంటనే కళ్ళ ముందు కదలాడతూనే రూపం ఎస్వీ రంగారావుది. ఆ వెంటనే స్ఫురణకు వచ్చేది మాధవపెద్ది గాత్రమే. ఎస్వీఆర్ నటనకు జీవం పోసిన నేపథ్య గాయకుడు మాధవపెద్ది. అంతేకాదు, దుర్యోధనుడు, రావణుడు, ఘటోత్కచుడు ఇలా ప్రతినాయక పాత్రలకు నేపథ్య గానం ఆయనదే. ఎస్వీరంగారావు, రేలంగి, రమణారెడ్డి లాంటి నాయకేతర నటుల నటనలతో ఆయన గొంతు మమేకం అయింది. మాధవపెద్దిది సుస్వరం. వివాహ భోజనంబు' అు తినుబండారాల గురించి వర్ణించినా, సరదా సరదా సిగరెట్టు' అు ధూమపానం అనర్థాల గురించి హెచ్చరించినా, అయయో జేబులో డబ్బులు పోయెనే' అంటూ పేకాట గురించి వాపోయినా, భళి భళి భళి భళి' దేవా అంటూ తత్త్వాన్ని బోధించినా, భలేచాన్సులే' అంటూ ఇల్లరికంలో ఉన్న మజాను తెలిపినా, మాధవపెద్ది సుస్పష్ట స్వరం చెవులలో ఇంపుగా మిపిస్తుంది. అపస్వరమే తెలియు గాయకుడు మా బాబాయ్' అు మాధవపెద్ది గురించి గాన గంధర్వుడు ఎస్పీ. బాలు అంటుండే వారు. మాధవపెద్ది సత్యం (మార్చి 11, 1922 – డిసెంబర్ 18, 2000) తెలుగు సిమా నేపథ్య గాయకుడు, రంగస్థల నటుడు. ఈయన తెలుగు, తమిళం, కన్నడ, మళయాళం, హిందీ, సింహళ భాషలతో సహా దాదాపు అ్ని భారతీయ భాషలలో 7,000 పైగా పాటలు పాడి ప్రసిద్ధి చెందాడు. సత్యం 1922, మార్చి 11 న బాపట్ల సమీపాన బ్రాహ్మణ కోడూరు గ్రామంలో మాధవపెద్ది లక్ష్మీ నరసయ్య, సుందరమ్మ దంపతులకు జ్మించాడు. వఅత్తిరీత్యా నటుడైన సత్యం చిన్నతనములో ఎమిదేళ్ల వయసునుండి రంగస్థల నాటకాలలో నటించేవాడు. తెలుగు రంగ స్థలముపై మల్లాది సూర్య నారాయణ నాటక బఅందములో సభ్యుగా హరిశ్చంద్ర నాటకములో నక్షత్రకు పాత్రను అద్భుతము పోషిస్తూ పేరు తెచ్చుకున్నాడు. ఆయన ప్రతిభను గుర్తించిన చక్రపాణి మాధవపెద్దిని తనతోపాటు మద్రాసు తీసుకువెళ్లి, తను నాగిరెడ్డితో కలిసి అప్పుడే కొత్తగా స్థాపించబడిన విజయా పిక్చర్స్ పతాకము కింద నిర్మిస్తున్న షావుకారు చిత్రములో నటించే అవకాశము కలుగ జేశాడు. ఈయన తొలిసారిగా వెండితెరపై హిందీ, తమిళ ద్విభాషాచిత్రం రామదాసులో కుపించాడు. ఆ సిమాకు రెండు భాషల్లోనూ తన పాత్రర పాటలు తనే స్వయంగా పాడాడు. మాధవపెద్ది సత్యం షావుకారు సిమాతో తెలుగు సిమా రంగములో అడుగు పెట్టాడు. ఈ సిమాలో సత్యం ఒక గుడ్డివాు పాత్రపోషించి ఆ పాత్రకు ఉన్న మూడు పాటలు పాడాడు. కొన్ని తెలుగు చిత్రాలలో నటించినా మాధవపెద్ది సత్యం ప్రధానంగా గాయకుడే. ఆయన ఆనాటి ప్రసిద్ధ సంగీత దర్శకులైన సాలూరు రాజేశ్వరరావు, ఘంటసాల వెంకటేశ్వరరావు తదితరు లందరితో పచేశాడు. ఎస్వీ రంగారావు, రేలంగి వెంకట రాయయ్య పాటలన్నీ దాదాపు ఆయనే పాడాడు. పౌరాణిక చిత్రాలలో పద్యాలు పాడటములో పేర్నొక గన్నాడు. ముఖ్యంగా పిఠాపురం నాగేశ్వరరావు, మాధవపెద్ది సత్యం జడి కలిసి పాడిన పాటలు తెలుగు వారి నోళ్ళలో ఇప్పటికి నానుతూనే ఉన్నాయి. 75 ఏళ్ళ వయసులో కూడా కఅష్ణవంశీ తీసిన సింధూరం సిమాలో సంకురాతిరి పండగొచ్చెరో పాటపాడి పలువురి ప్రశంసలందు కున్నాడు. ఇలా ఎందఱో నటులకు ఆయన కంఠం అమరి పోయింది. రంగస్థల అనుభవం ఆయ్ను తీర్చిదిద్దింది. పద్యం ఆయన గళంలో వయ్యారాలు ఒలికించు కుంది. పాట ఆయన గొంతులో ఒదిగి పోయింది. పాడుతున్నది పాత్రలేమో, పాత్రదారులేమో అుపించేలా పాత్రలలో ఆయన స్వరం పరకాయ ప్రవేశం చేస్తుంది. ఆయన పద్యంలో భావం తొణికిస లాడుతుంది. ఆయన పాటలో రాగం అలవోకగా అమరి పోతుంది. ఆయన కంఠంలో గాంభీర్యం నాట్య మాడుతుంది. ఆయన కంఠంలో హాస్యం గిలిగింతలు పెడుతుంది. తనకు వచ్చిన గౌరవ పురస్కారాలను ఎప్పుడూ ప్రదర్శించు కోలేదు. కారు కూడా ఎక్కేవారు కాదు. రైలులో సెకండ్ క్లాసులోనే ప్రయాణించే వాడు. మాయాబజార్‌లో నాన్న పాడిన 'వివాహ భోజనంబు' పాట 'సాంగ్ ఆఫ్ ద మిలీయమ్'గా ఎంపికయినా ఏ మాత్రం గర్వించలేదు. ఆయన సిమా పరిశ్రమలో యాభై ఏళ్లకు పైగా ఉన్నప్పటికీ విజిటింగ్ కార్డు కూడా ఉండేది కాదు. ఆయన 78 సంవత్సరాల వయసులో 2000, డిసెంబర్ 18న చెన్నైలో అస్వస్థతతో మరణించాడు. ఆయన కుమారుడు, కూచిపూడి నఅత్య కోవిదుడు మాధవపెద్ది మూర్తి తన తల్లితండ్రుల జ్ఞాపకార్థం ' మాధవపెద్ది సత్యం అవార్డు, మాధవపెద్ది ప్రభావతి అవార్డును ' నెలకొల్పారు. ఆ పురస్కారం అందుకొన్న వారిలో ఎం. ఎస్. విశ్వనాథన్, పి. బి. శ్రీవాస్ లాంటి ప్రముఖులున్నారు.

# అసమాన నఅత్యకళాకారిణి



ప్రముఖ నఅత్య కళాకారిణి, పద్మ భూషణ్ పురస్కార గ్రహీత మఅణాళినీ సారాభాయ్ పేరు శాస్త్రీయ నఅత్య రంగంలో ఎరుగు వారు అరుదు. శాంతినికేతన్లో గురు రవీంద్రనాథ్ ఠాగూర్ దగ్గర విద్యాభ్యాసం చేసిన మఅణాళిని భరత నాట్యం, మోహినీ యాట్టం, కథాకళి నాట్య రీతులలో శిక్షణ పొందారు. నాట్యకారిణిగానే కాదు, కవయిత్రిగా, రచయితగా, నఅత్య దర్శకురాలిగా ఆమె ఖ్యాతి పొందారు. మఅణాళినికి భరతనాట్యం పంచ ప్రాణం. నాట్యమే సర్వస్వం. నాట్యం కోసం జీవితంలో అసలు పెళ్లే చేసుకో కూడదు అనుకున్నారు. ఆమె కుటుంబానికి స్నేహితులైన పరమాణు శాస్త్రవేత్త హోమీ జహంగీర్ భాభానే ... మరో శాస్త్రవేత్త విక్రమ్ సారాభాయ్‌ను మఅణాళినికి పరిచయం చేశారు. విక్రమ్ ఆమెను కలిసిన తర్వాత ఆమె కూడా మారారు. తర్వాత... మఅణాళిని విక్రమ్ పెళ్లి చేసుకున్నారు. మఅణాళిని సారాభాయ్ (1918 మే 11 – 2016 జనవరి 20) భారతీయ సాంప్రదాయ నఅత్య కళాకారిణి, నఅత్య దర్శకురాలు, నఅత్య గురువు. ఆమె "దర్పణ అకాడమీ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్"కు వ్యవస్థాపకురాలు. అహ్మదాబాదు లోీ ఈ సంస్థలో నఅత్య రీతులు, నాటకాలు, సంగీతం, తోలుబమ్మపాటలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఆమె 18,000 మంది శిష్యులకు భరత నాట్యం, కథాకళి లలో శిక్షణ ఇవ్వడం సామాన్యమైన విషయం కాదు. మఅణాళిని కేరళ లోీ మాజీ పార్లమెంట్ సభ్యులు, సామాజిక కార్యకర్త అయిన అమ్ము స్వామినాథన్ కుమార్తె. ఆమె బాల్యం స్విట్జర్లాండ్ లో గడిచింది. ఆమె "డాల్‌క్రోజ్" పాఠశాలలో తొలి పాఠాలుగా పశ్చిమాది నఅత్య భంగిమలను నేర్చుకున్నారు...ఆమె శాంతి నికేతన్‌లో రవీంద్ర నాథ్ ఠాగూర్ మార్గదర్శకత్వంలో విద్యాభ్యాసం చేశారు. అక్కడ జీవిత యదార్థాలను గ్రహించే అవకాశాలు కలిగాయి. తర్వాత ఆమె కొంతకాలం అమెరికా సంయుక్త రాష్ట్రాలకు వెళ్ళి... అమెరికన్ అకాడమీ ఆఫ్ ఫ్రెంచ్ ఆర్ఛివ్స్ ఇంటర్నేషనలాలిన్ డి లా డాన్సె నుండి డిప్లొమాడ్రామాటిక్ ఆర్ట్స్ లో చేరారు.

తర్వాత ఆమె కొంతకాలం అమెరికా సంయుక్త రాష్ట్రాలకు వెళ్ళి... అమెరికన్ అకాడమీ ఆఫ్ ఫ్రెంచ్ ఆర్ఛివ్స్ ఇంటర్నేషనలాలిస్ డి లా డాన్సె నుండి డిప్లొమాడ్రామాటిక్ ఆర్ట్స్ లో చేరారు. ఆయన మద్రాసు రాష్ట్ర (తమిళనాడు) కు అటార్నీ జనరల్ బాధ్యతలు కూడా నిర్వహించారు.

మఅణాళిని భర్త భారతీయ భౌతిక శాస్త్రవేత్త విక్రం సారాభాయ్ కాగా, భారతీయ అంతరిక్ష కార్యక్రమ పిత విక్రం సారాభాయ్ తన భార్యకు తన కెరీర్ ను పెంపొందించు కునేందుకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఇచ్చారు. వారికి ఒక కుమారుడు కార్తికేయ సారాభాయ్, ఒక కుమార్తె మల్లికా సారాభాయ్ ఉన్నారు. కుమార్తె మల్లిక కూడా నఅత్య కళాకారిణియే. మఅణాళిని అహ్మదాబాద్ లోీ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2016, జనవరి 21న మరణించారు.

తర్వాత భారత దేశానికి వచ్చి ఆమె దక్షిణాది సాంప్రదాయక నఅత్యం అయిన భరతనాట్యాన్ని "మీనాక్షి సుందరంపిళ్ళై" ద్వారా, కథాకళి నఅత్యాన్ని "తకఘి కుంచు కురూప్" ద్వారా శిక్షణ పొందారు. మఅణాళిని 1948 లో దర్పణ అనే సంస్థను స్థాపించారు. ఒక సంవత్సరం తరువాత పారిస్ లో "థియేటర్ నేషనల్ డి చైల్లోట్" లో ప్రదర్శన ఇచ్చారు. మఅణాళిని సుమారు మూడు వందలకు పైగా నాటకాలకు దర్శకత్వం వహించారు. ఆమె అనేక నవలలు, కవితలు, నాటకాలు, కథలు పిల్లల కోసం రచించారు.

ఆమె గుజరాత్ రాష్ట్ర హాండీక్రాఫ్ట్స్ అండ్ హాండ్ లూం డెవలప్ మెంట్ సంస్థకు చైర్‌పర్సన్ గా, గాంధీ ఆశయాల ప్రోత్సాహం కోసం యేర్పడిన, సర్వోదయ ఇంటర్నేషనల్ ట్రస్ట్‌కు ఆమె ఒక ట్రస్టీగా కూడా ఉన్నారు. మఅణాళిని సారాభాయ్ 1965లో పద్మశ్రీ, 1992 లో భారతదేశ విశిష్ట పురస్కారం పద్మభూషణ అవార్డును అందుకున్నారు. 1997 లో యు.కె లోీ న్యూయాచ్ కు చెందిన అంగిలియా విశ్వ విద్యాలయం ఆమెకు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. ఫ్రెంచ్ ఆర్ఛివ్స్ ఇంటర్నేషనలాలిస్ డి లా డాన్సె నుండి డిప్లొమా, మెడల్ అందుకున్న మొదటి వ్యక్తిగా చరిత్రలో నిలిచారు. 1990 లో పారిస్ లోీ ఇంటర్నేషనల్ డాన్స్ కౌన్సిల్ లో ఎగ్జిక్యూటివ్ కమిటీలో నామినేట్ చేయ బడ్డారు. 1994 లో న్యూఢిల్లీ లో సంగీత నాటక అకాడమీ పురస్కారాన్ని అందుకున్నారు. మెక్సికో ప్రభుత్వం నుండి బంగారు పతకాన్ని పొందారు. సాంప్రదాయిక నఅత్య రంగంలో "మఅణాళినీ సారాభాయ్ అవార్డ్ ఫర్ క్లాసికల్ ఎక్సలెన్స్" అవార్డును ప్రకటించింది. 2013లో కేరళ ప్రభుత్వ వార్షిక పురస్కారమైన నిషాగంధి పురస్కారానికి ఆమె మొదటి గ్రహీత. మఅణాళిని కుటుంబీకులు పేరు మోసిన వారు కావడం విశేషం. ఆమె తండ్రి డా.స్వామినాథన్ మద్రాసు హైకోర్టులో పేరు పొందిన బారిష్టరు. మద్రాసు లా కాలేజీలో ప్రిన్సిపాల్‌గా ప చేశారు. అమె తల్లి అమ్ము స్వామినాథన్ ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు. మాజీ ఎం.పీ. మఅణాళిని సోదరి డా. లక్ష్మీ సెహగల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ లోీ "రాణి ఆఫ్ ఝాన్సీ రెజిమెంట్" విభాగానికి కమాండర్ గా ఉండేది. ఆమె సోదరుడు "గోవింద స్వామినాథన్" మద్రాసు హైకోర్టులో పేరుమోసిన న్యాయవాది.

విక్రమ్ ఆమెను కలిసిన తర్వాత ఆమె కూడా మారారు. తర్వాత... మఅణాళిని విక్రమ్ పెళ్లి చేసుకున్నారు. మఅణాళిని సారాభాయ్ (1918 మే 11 – 2016 జనవరి 20) భారతీయ సాంప్రదాయ నఅత్య కళాకారిణి, నఅత్య దర్శకురాలు, నఅత్య గురువు. ఆమె "దర్పణ అకాడమీ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్"కు వ్యవస్థాపకురాలు. అహ్మదాబాదు లోీ ఈ సంస్థలో నఅత్య రీతులు, నాటకాలు, సంగీతం, తోలుబమ్మపాటలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఆమె 18,000 మంది శిష్యులకు భరత నాట్యం, కథాకళి లలో శిక్షణ ఇవ్వడం సామాన్యమైన విషయం కాదు. మఅణాళిని కేరళ లోీ మాజీ పార్లమెంట్ సభ్యులు, సామాజిక కార్యకర్త అయిన అమ్ము స్వామినాథన్ కుమార్తె. ఆమె బాల్యం స్విట్జర్లాండ్ లో గడిచింది. ఆమె ''డాల్‌క్రోజ్'' పాఠశాలలో తొలి పాఠాలుగా పశ్చిమాది నఅత్య భంగిమలను నేర్చుకున్నారు...ఆమె శాంతి నికేతన్‌లో రవీంద్ర నాథ్ ఠాగూర్ మార్గదర్శకత్వంలో విద్యాభ్యాసం చేశారు. అక్కడ జీవిత యదార్థాలను గ్రహించే అవకాశాలు కలిగాయి. తర్వాత ఆమె కొంతకాలం అమెరికా సంయుక్త రాష్ట్రాలకు వెళ్ళి... అమెరికన్ అకాడమీ ఆఫ్ ఫ్రెంచ్ ఆర్ఛివ్స్ ఇంటర్నేషనలాలిస్ డి లా డాన్సె నుండి డిప్లొమాడ్రామాటిక్ ఆర్ట్స్ లో చేరారు. ఆయన మద్రాసు రాష్ట్ర (తమిళనాడు) కు అటార్నీ జనరల్ బాధ్యతలు కూడా నిర్వహించారు. మఅణాళిని భర్త భారతీయ భౌతిక శాస్త్రవేత్త విక్రం సారాభాయ్ కాగా, భారతీయ అంతరిక్ష కార్యక్రమ పిత విక్రం సారాభాయ్ తన భార్యకు తన కెరీర్ ను పెంపొందించు కునేందుకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఇచ్చారు. వారికి ఒక కుమారుడు కార్తికేయ సారాభాయ్, ఒక కుమార్తె మల్లికా సారాభాయ్ ఉన్నారు. కుమార్తె మల్లిక కూడా నఅత్య కళాకారిణియే. మఅణాళిని అహ్మదాబాద్ లోీ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2016, జనవరి 21న మరణించారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి సర్దేశాయి

ఒకవైపు నిరంతర పరిశోధనలు, మరోవైపు సాహిత్య రంగంలో విశేష కఅషి, పరిశోధనల ద్వారా పేటెంటు హక్కులు పొందడం, నిరంతర రచనా వ్యాసంగం, ఇతర సాధ్యమైన ప్రతిభ ఒక్కరికే సొంతం. అవి సాధించిన వాడు తెలుగు వాడు కావడం గర్వకారణం. ఆయనే అచ్చ తెలుగు వారైన సర్దేశాయి తిరుమల రావు. ఆయన జీవితం పలు ప్రత్యేకతల సమాహారం. 1954లో తైల సాంకేతిక పరిశోధనా సంస్థలో కెమిస్టుగా కెరీర్ ను ప్రారంభించి, 1983 జూలై 31న డైరెక్టర్‌గా పదవీ విరమణ చేసేంత వరకూ సర్దేశాయి తిరుమలరావు ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకపోవడం గమనార్హం. ఆయన పేరిట తైలసాంకేతిక రంగంలో పదకొండు పేటెంట్లు ఉండడం విశేషం. సంస్థ కేంద్ర ప్రభుత్వం యేటా ఉత్తమ పరిశోధనా సంస్థలకు ఇచ్చే బహుమతులలో ఐదు సార్లు బంగారు పతక్కాన్ని, పది సార్లు రజత కాంస్య పతకాలను గెలుచుకోవడం సామాన్యమైన విషయమేమీ కాదు. జాతీయ, విదేశీయ పత్రికలలో తైలసాంకేతికత మీద ఐదు వందలకు పైగా పరిశోధనా, సిద్ధాంత వ్యాసాలు వ్రాయడం ఆయనకే సుసాధ్యమైంది. సర్దేశాయి తిరుమల రావు ( నవంబర్ 28, 1928 – మే 11, 1994) వఅత్తిరీత్యా తైల పరిశోధనా శాస్త్రవేత్త. ప్రవఅత్తిరీత్యా సాహితీ విమర్శకుడు. ఆజన్మ బ్రహ్మచారి. కర్నూలు జిల్లా జోహారా పురంలో పేద మధ్వ బ్రాహ్మణ కుటుంబంలో కఅష్ణవేణమ్మ, నరసింగరావు దంపతులకు 1928, నవంబర్ 28న జ్మించారు. అయన పూర్వీకుడు వెంకన్న పంతులు ఆదోని నవాబు దగ్గర మంత్రిగా పచేసి మంత్రాలయంలో రాఘవేంద్ర మఠం స్థాపనకు తోడ్పడిన వారు. ఆదోని, అనంతపురం లలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో, అనంతపురం దత్త మండల కళాశాల, తరువాతి కాలంలో గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాలలో చదివారు. 1954లో రాజస్థాన్ రాష్ట్రం పిలానీ కి చెందిన బిర్లా ఇన్స్టిట్యూట్‌నుండి ఎం.ఎస్.సి. కెమిస్ట్రీ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యారు. 1954లో తైల సాంకేతిక పరిశోధనా సంస్థలో కెమిస్టుగా కెరీర్ ను ప్రారంభించి, 1983 జూలై 31న డైరెక్టర్ గా పదవీ విరమణ గావించారు. ఇదిలా ఉంటే ఆయన చేసిన సాహిత్య సేవ ఎనలేది. ప్రతి రచననూ విమర్శనాత్మక దఅష్టితో చూసే వాడు. కన్యాశుల్క నాటక కళ, సాహిత్య తత్త్వము – శివభారత దర్శనము అనే పుస్తకాలను రాశారు. మాలపల్లి మీద రచన పూర్తి చేయకుండానే ఆయన 11, 1994లో కన్నుమూశారు. ఆయన విమర్శకు గుర్తింపుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం 1989లో తిక్కవరపు రామిరెడ్డి స్మారక పురస్కారాన్ని ఇచ్చింది. అయన సాహిత్య కఅషి గుర్తించి శ్రీకఅష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం 1989లో గౌరవ డాక్టరేట్ (డి.లిట్) ప్రదానం చేసింది. విమర్శలు మాత్రమే కాకుండా సఅజనాత్మక రచనలు కొన్ని చేశారు. వాటిలో 'పద్మావతీ చరణచారణ చక్రవర్తి', 'పగచిచ్చు' అనే నాటికలు, 'భూసూక్తము' అనే కథా ఉన్నాయి. అయన విషయ పరిజ్ఞానానికి, విమర్శనాదఅష్టికి, అభిరుచికి అద్దం పట్టే కొన్ని చర్చలు ఇలా ఉన్నాయి. అంతేగాక భారతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ది హిందు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, బ్లిట్జ్, సైన్స్‌టుడే మొదలైన పత్రికలలో సాహిత్య, సాహిత్యేతర అంశాలపై ఎన్నో వ్యాసాలు, ఉత్తరాలు వ్రాశారు. చర్చలు చేశారు. అసలు పేరుతో పాటుగా 'తి', 'ఏశ్శంకతిమ్మణ్ణ', 'పైథోగొరస్' మొదలైన తొమ్మిది కలంపేర్లతో రచనలు చేశారు. భారత,రామాయణ,భాగవతముల ఆద్యంతముల ఆంతర్యమునీ తిక్కన స్త్రీపర్వములోీ ఛందో వైవిధ్యములోీ ఆంతర్యమునీ వేదవ్యాసుడు బ్రాహ్మణేతరుడా? కన్యాశుల్కంలో అసభ్యత ఉన్నదా?బీ హిమలేహ్యం – శేషేంద్ర జాలంబీ మినీకవిత – మాక్సీ వ్యాఖ్యబీ తెలుగు మీద కన్నడ ప్రభావ మెంత? మాలపల్లి పై ఈస్టలిన్ ప్రభావం కలదా? లాంటి వ్యాసాలను వివిధ పత్రికలలో ప్రచురించారు. తెలుగు విశ్వ విద్యాలయం రాచపాళెం చంద్రశేఖరరెడ్డి సంపాదకత్వంలో సర్దేశాయి తిరుమలరావు విమర్శ వ్యాసాలను విమర్శ – ప్రతివిమర్శ పేరుతో ప్రకటించింది. 1965 ప్రాంతం నుండి 1994లో కన్నుమూసేంత వరకూ భారతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ది హిందు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలలో రాసిన వ్యాసాలను, లేఖలను, సాహితీ విమర్శలను సేకరించి జ్ఞానసింధు సర్దేశాయి తిరుమలరావు అనే పుస్తకంగా తీసుకొచ్చారు. ఆయన విమర్శకు గుర్తింపుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం 1989లో తిక్కవరపు రామిరెడ్డి స్మారక పురస్కారాన్ని ఇచ్చింది. అయన సాహిత్య కఅషి గుర్తించి శ్రీకఅష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం 1989లో గౌరవ డాక్టరేట్ (డి.లిట్) ప్రదానం చేసింది. విమర్శలు మాత్రమే కాకుండా సఅజనాత్మక రచనలు కొన్ని చేశారు. వాటిలో 'పద్మావతీ చరణచారణ చక్రవర్తి', 'పగచిచ్చు' అనే నాటికలు, 'భూసూక్తము' అనే కథా ఉన్నాయి.

# ఆహార ధాన్యాలకు కొదువ లేదు...



**న్యూఢిల్లీ :** దేశంలో డిమాండ్‌కు తగినట్టు ఆహార ధాన్యాలు పుష్కలంగా ఉన్నాయని, నిత్యావసరాలను అక్రమంగా నిల్వచేసి కృత్రిమ కొరతను సృష్టించడానికి ప్రయత్నించరాదని ప్రభుత్వం హెూల్‌సేల్ వ్యాపారులను హెచ్చరించింది. భారత్ పాకిస్థాన్ మధ్య సంఘర్షణ కొనసాగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. ఈ విషయంలో ప్రజలు ఆందోళన చెందడం కానీ, ఆహార ధాన్యాల కొనుగోలుకు మార్కెట్లకు పరుగులు తీయడం కానీ అక్కరలేదని కేంద్ర ఆహార , వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషీ సామాజిక మాధ్యమంలో విజ్ఞప్తి చేశారు. హెూల్‌సేల్, రిటైల్ వ్యాపారులు, వ్యాపార సంస్థలు చట్టపరసంస్థలకు సహకరించాలని ఆయన కోరారు. ఎవరైనా నిత్యావసరాలను అక్రమంగా దాచిపెట్టినా, నిల్వచేసినా, నిత్యావసరాల చట్టం కింద శిక్షకు గురవుతారని హెచ్చరించారు. బియ్యం, గోధుమలు, పప్పుధాన్యాలు, ఇవన్నీ మామూలు స్థాయి కన్నా ఎక్కువగానే అందుబాటులో ఉన్నాయన్నారు. ఇదిలా ఉండగా, కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ శుక్రవారం దేశంలో ఆహార ధాన్యాల నిల్వలపైన, రుతుపవనాలతో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్‌కు సన్నద్ధతపై సమీక్షించారు. పాక్‌తో సాగుతున్న సంఘర్షణ కారణంగా సరిహద్దుల్లోని రైతులు విత్తనాలు నాటే పనుల్లో ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు సూచనలిస్తూ సహకరించాలన్నారు. సరిహద్దుల్లోని గ్రామాలు ఖాళీ చేసే పరిస్థితి ఏర్పడితే వారికి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ఆయా రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులతో మాట్లాడతానని చెప్పారు. ఆహార ధాన్యాల సరఫరా పరిస్థితిని వివరిస్తూ వరిధాన్యం సాధారణ నిల్వలు 135 లక్షల టన్నులు కాగా, ప్రస్తుతం 356.42 లక్షల టన్నుల వరకు ఉన్నాయని, అలాగే గోధుమలు సాధారణ నిల్వ 276 లక్షల టన్నులు కాగా, ప్రస్తుతం 383.32 లక్షల టన్నుల వరకు ఉన్నాయని వివరించారు. ఇవేకాక 17 లక్షల టన్నుల ఖాద్యతైలాల నిల్వలు ఉన్నాయని తెలిపారు. అక్టోబర్ నుంచి సెప్టెంబర్ వరకు చక్కెర మార్కెటింగ్ సీజన్ కాగా, 79 లక్షల టన్నుల చక్కెర నిల్వలతో సీజన్ ప్రారంభమవుతుందని, 262 లక్షల టన్నుల వరకు ఉత్పత్తి కావచ్చని అంచనా వేశారు. ప్రస్తుతం దాదాపు 257 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి అయిందని చెప్పారు.

## సరిహద్దుల్లో డ్రోన్ వార్



**న్యూఢిల్లీ :** సరిహద్దుల్లో టెన్షన్ టెన్షన్ వాతావరణం నెలకొంది. పాక్ యథేచ్ఛగా కాల్పుల విరమణకు తూట్లు పొడుస్తోంది. శుక్రవారంనాడు రాత్రి నియంత్రణ రేఖతో పాటు జమ్మూ, పంజాబ్, రాజస్థాన్, గుజరా త్ సరిహద్దుల్లో పాక్ డ్రోన్ల వర్షం కురిపించింది. ఆయా రాష్ట్రాల్లోని మొత్తం 20పట్టణాలను లక్షంగా చేసుకుంది. అయితే భారత బలగాలను పాక్ డ్రోన్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాయి. జమ్మూ కశ్మీర్‌లోని అవంతిపోరా ఎయిర్‌బేస్, ఎయిర్‌పోర్ట్‌పై దాడియత్నాన్ని బలగాలు భగ్నం చేశాయి. మరోవైపు శ్రీనగర్‌లో రాత్రి 9.22గంటలకు భారీ పేలుడు శబ్దం వినిపించింది. మూడు రాష్ట్రాల్లో పలు చోట్ల కాల్పులు, పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. పఠాన్‌కోట్, సాంబా, జైసల్మీర్, బార్మర్, పోఖ్రాన్ ప్రాంతాల్లో డ్రోన్ దాడులకు పాక్ యత్నించింది. పంజాబ్‌లోని అమృత్‌సర్, హెూషియాపూర్, గురుదాస్‌పూర్, టార్న్‌టరన్‌లలో కూడా డ్రోన్‌దాడులకు దిగింది. ఫి రోజ్‌పూర్‌లోని జనావాసాలను డ్రోన్లు టార్గెట్ చేసుకున్నాయి. ఈ ఘటన లో ఓ కుటుంబానికి తీవ్ర గాయాలైనట్లు తెలిసింది. జమ్మూలో రెండు భారీ పేలుడు శబ్దాలు వినిపించాయి.

దీంతో పెద్ద ఎత్తున సైరన్ల మోత మోగింది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర సిఎం ఒమర్ అబ్దుల్లా కూడా ధ్రువీకరించారు. స్థానిక మసీదుల్లోని మైక్‌లను ఉపయోగించి ఇళ్లలోని లైట్లను ఆపాలని అధికారులు ప్రజలకు సూచించారు. వెంటనే జమ్మూ వ్యాప్తంగా బ్లాక్‌ఔట్ పాటించడంతో పట్టణం మొత్తం చీకట్లు అలుముకున్నాయి. సంబంధిత చిత్రాలను సిఎం తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఉధంపూర్‌లో పూర్తిగా బ్లాక్‌ఔట్ పాటించారు. అఖ్నూర్, సాంబా, పూంచ్ సెక్టార్‌లో పాక్ వైపు నుంచి కాల్పుల మోత మోగింది. ఎల్‌వోసి వెంట కాల్పుల శబ్దాలతో పాటు పేలుళ్లు జరిగినట్లు తెలిసింది. యూరీ, రాజౌరి సరిహద్దుల్లోని నివాసాలను పాక్ సేనలు లక్షంగా ఎంచుకుని కాల్పులకుదిగాయి. హర్యానాలోని పంచకులా, అంబాలోనూ బ్లాక్ ఔట్ పాటించారు.

# పాక్ దొమ్మి దాడి వమ్ము



**న్యూఢిల్లీ :** పాకిస్థానీ దాడుల వ్యవస్థను భారత సైన్యం ఏళ్ల తరబడి సంతరించుకుని ఉన్న ధీటైన ఆయుధ వ్యవస్థతో ఛిన్నాభిన్నం చేసింది. రష్యా నిర్మిత ఎస్ 400, బరాక్, 8, ఆకాశ్ క్షిపణులను , సంబంధిత వ్యవస్థను భారతీయ సేనలు తమ ఎదురుదాడులకు వాడాయి. చాప కింద నీరుగా పాకిస్థాన్ చైనా ఇతర దేశాల నుంచి సంతరించుకున్న పలు శ్రేణుల ఎఫ్ 16 ఫైటర్లు డ్రోన్ల వ్యవస్థను లక్షాలు చేరనివ్వకుండా మధ్యలోనే నిలిపివేసి, దెబ్బతీసేందుకు భారత్ అత్యంత కీలకమైన ఆయుధ వ్యవస్థలను రంగంలోకి దింపింది. శత్రుదేశం పాకిస్థాన్ దూకుడు తీరును బట్టి ఇప్పుడు ఎస్ ఆయుధ వ్యవస్థను ఇతర క్షిపణులను వాడారు. తరువాతి క్రమంలో పరిస్థితిని బట్టి మరింత ఆయుధ పాటవం రంగంలోకి దిగుతుందని సైనిక వర్గాలు తెలిపాయి. భారతదేశంలో అత్యంత కీలక ప్రాంతాలలో నెలకొని ఉన్న వివిధ స్థాయిల సైనిక స్థావరాలను ఎంచుకుని దాడులకు దిగేందుకు , పెద్ద ఎత్తున నష్టం కల్గించేందుకు పాకిస్థాన్ సమాయత్తం అయింది. దీనిని భారతీయ ఇంటలిజెన్స్ వర్గాలు ముందుగా పసికట్టాయి. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌కు ఉన్న బలీయ క్షిపణి వ్యవస్థను దెబ్బతీసేందుకు అవసరం అయిన కీలక ఆయుధ వ్యవస్థలకు పని చెప్పిందని వెల్లడైంది.

## సరిహద్దుల్లో టెన్షన్ టెన్షన్అదనపు డిప్యూటీ కమిషనర్ తో పాటు ఐదుగురు మృతి

భారత్–పాక్ సరిహద్దుల్లో టెన్షన్ టెన్షన్ వాతావరణం నెలకొంది. పాక్ (%×అస జం ్ఖుు౧%) యథేచ్ఛగా కాల్పుల విరమణకు తూట్లు పొడుస్తోంది. సరిహద్దుల్లో పాక్ డ్రోన్ల వర్షం కురుపిస్తోంది. భారత భద్రత బలగాలను పాక్ డ్రోన్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాయి. జమ్ము కశ్మీర్‌లో పాక్ రేంజర్లు జరిపిన కాల్పుల్లో అదనపు డిప్యూటీ కమిషనర్ రాజ్ కుమార్ తాపతో మరో ఐదుగురు మృతి చెందినట్లు ఆర్మీ అధికారులు వెల్లడించారు. రాజ్ కుమారి నివసిస్తున్న ఇంటి(క్వార్టర్)పై షెల్ పడడంతో కన్నుమూశాడు. ఈ ఘటనలో మరో ఇద్దరు అధికారులు గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. అధికారి మృతిపట్ల సిఎం ఒమర్ అబ్దుల్లా సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. శ్రీనగర్ నుంచి ప్రారంభిస్తే గుజరాత్ వరకు పాక్ దాడులకు పాల్పడుతోంది. పఠాన్‌కోట్‌లో పేలుళ్ల శబ్దాలు మారుమోగుతుండడంతో



స్థానికులు భయంతో వణికిపోతున్నారు. శనివారం ఉదయం ఐదు గంటల నుంచే భారీ పేలుళ్ల శబ్దాలు వినిపిస్తున్నాయి. పాక్ దాడులను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొడుతోంది.

## రెడ్ స్క్వేర్‌లో ఘనంగా విక్టరీ డే పరేడ్ ఉత్సవాలు



**మాస్కో :** విక్టరీ డే పరేడ్ సందర్భంగా రష్యా శుక్రవారం ఉదయం రెడ్ స్క్వేర్‌లో తన సైనిక పాటవాన్ని ప్రదర్శించింది. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై సోవియట్ యూనియన్ సాధించిన విజయానికి గుర్తుగా మాస్కోలో జరుగుతున్న ఈ విజయోత్సవాలకు దాదాపు 30 మంది పైగా ప్రపంచ నేతలు హాజరయ్యారు. హాజరైన వారిలో చైనా అధ్యక్షులు జి జిన్‌పింగ్, బ్రెజిల్ అధ్యక్షులు లూలా డసిల్వా, వెనిజులా అధినేత నికొలస్ మదురో, క్యూబా అధ్యక్షులు కానెల్ సహా పలువురు రష్యా మిత్ర దేశాల నేతలు కూడా వున్నారు. కాగా ఈ ఉత్సవాలకు వచ్చిన యురోపియన్ నేతల్లో సెర్బియా, స్లోవేకియా అధ్యక్షులు మాత్రమే వున్నారు. చివరి నిముషంలో అజర్‌బైజాన్, లావోస్ అధ్యక్షుల పర్యటనలు రద్దయ్యాయి. అమెరికా నుండి ఉన్నత స్థాయిలో అధికారులెవరూ ఈ పరేడ్‌లో పాల్గనలేదు. ఆర్మేనియా, ఇజ్రాయిల్, మంగోలియా, అమెరికా సహా పలు దేశాలకు చెందిన రెండో ప్రపంచ యుద్ధ వీరులు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. పరేడ్ ప్రారంభం కాగానే రష్యా రక్షణ మంత్రి ఆండ్రె బెలూసొవ్ సైనిక బలగాను అభినందించారు. పరేడ్‌లో 11 వేల మందికి పైగా సైనికులు కవాతు నిర్వహించారు. ప్రత్యేక మిలటరీ ఆపరేషన్ పేరుతో ఉక్రెయిన్ యుద్ధంలో పాల్గన్న మరో 1500 మంది సైనికులు కూడా ఈ కవాతులో పాల్గన్నారు. మిత్రదేశాల సైన్యం కూడా ఈ కార్యక్రమంలో పాల్గంది. మాస్కోతో పాటుగా రష్యా వ్యాప్తంగా ఇతర నగరాలైన సెయింట్ పీటర్స్‌బర్గ్, వ్లాదివొస్తోక్, ఉలన్షుద్, నొవొసిబిర్‌స్టిక్, ఉఫా, కజన్, తదితర నగరాల్లో విక్టరీ డే ఉత్సవాలు జరిగాయి. రెడ్ స్క్వేర్‌లో సాంప్రదాయ విజయ దినోత్సవాన్ని పురస్కరించుకుని చేసే ప్రసంగంలో భాగంగా పుతిన్ ప్రసంగించారు.

# ప్రధాని షెహబాజ్ షరీఫ్ పిరికివాడు



**ఇస్లామాబాద్ :** పాకిస్తాన్ ప్రజలు, నేతలు, సైన్యం భారత్ దాడులతో బెంబేలెత్తుతున్న వేళ%ా%పాకిస్తాన్ పార్లమెంట్ సభ్యుడే ఏకంగా ఆ దేశ ప్రధానిపై విపరీతమైన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని షెహబాజ్ షరీఫ్ పిరికివాడు అని వ్యాఖ్యానించారు. ప్రధాని తీరే ఇలావుంటే భారత్‌పై ఏ విధంగా పోరాడగలమంటూ ఆయన వ్యాఖ్యానించారు. భారత దాడుల గురించి పాకిస్తాన్ పార్లమెంట్‌లో ప్రసంగిస్తూ ఎంపి తహీర్ ఇక్బాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని షరీఫ్‌పై ఎంపి చేసిన ఈ వ్యాఖ్యలు వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. పాక్‌లోని పలు లక్ష్యాలపై భారత్ దాడులు చేసిన వెంటనే షరీఫ్ పత్రికా సమావేశంలో మాట్లాడారు.

# మేము జోక్యం చేసుకోం :



**న్యూయార్క్ :** భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు పెచ్చరిల్లుతున్న తరుణంలో ఆ విషయంలో తాము జోక్యం చేసుకోవాలనుకోవడం లేదని అమెరికా పేర్కొంది. ప్రాథమికంగా అది తమ పని కాదని వ్యాఖ్యానించింది. గురువారం ఒక టివి ఇంటర్వ్యూలో అమెరికా ఉపాధ్యక్షులు జెడి వాన్స్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. భారత్, పాకిస్తాన్‌లను అమెరికా నియంత్రించలేదన్నారు. అయితే ఆ రెండు దేశాలు ఉద్రిక్తతలను తగ్గించుకునేలా తాము ప్రోత్సహించగలమని చెప్పుకొచ్చారు. సాధ్యమైనంత త్వరగా ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు చల్లారాలని అమెరికా కోరుకుంటోందని, ఈ మేరకు అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో చేసిన ప్రకటనలను వాన్స్ ఉదహరించారు.

# ఉగ్రవాదానికి ఊతం.. పాకిస్తాన్ పతనం

స్వాతంత్ర్యం తర్వాత కూడా భారతదేశానికి శత్రుబాధలు తప్పలేదు. అప్పటి ఆల్ ఇండియా ముస్లింలీగ్ నాయకుడు మహ్మద్‌అలీ జిన్నా భారత్ నుండి ముస్లింలను వేరు చేసి ప్రత్యేక ముస్లిం దేశం కోసం ఒత్తిడి తేవడం జరిగింది. మత ప్రాతిపదికన 1947 ఆగస్టు 14 వ తేదీన ఇండియా విభజన జరిగి పాకిస్తాన్ ఏర్పడింది. పాకిస్తాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడి సుమారు 78 సంవత్సరాలు కావస్తున్నా, భారత్‌పై ఆ దేశం ఇంకా ప్రతీకారాలతో రెచ్చిపోవడం దేనికి సంకేతం? భారత్‌పాక్ మధ్య కుదిరిన సిమ్లా, లాహెూర్ ఒప్పందాలు ఏమైనాయి? రక్తపాతంతో పాక్ ఇప్పటివరకు ఏం సాధించింది? తన శక్తికిమించిన ఆయుధాలను కొనుగోలుచేసి, అణ్వస్త్రాలను ప్రోదిచేసి, క్షిపణులకు పదును పెట్టి, ఉగ్రవాదులకు ప్రోత్సాహమిచ్చి, భారత ఉపఖండంలో శాంతికి విఘాతం కలిగిస్తున్న దాయాది దేశానికి ఒనగూడే ప్రయోజనమేమీ లేదు. ఇప్పటికే ఆర్థికంగా చితికిపోయి, అంతర్గత కలహాలతో కకావికలమైన పాక్ తన పొరుగుదేశం భారత్‌తో యుద్ధం చేసి, విజయం సాధించగలదనుకోవడం భ్రమ మాత్రమే. ఉగ్రవాదుల ఏరివేతకు భారత్ తలపెట్టిన ఒక చిన్న చర్యకే పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టింది. పహల్గాం నరమేధానికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సింధూర్'ను చేపట్టింది. ఉగ్రవాదులను మట్టుపెట్టడంతో భారత్ శాంతిస్తుందని అంతా భావించారు. పాకిస్తాన్ తాను చేసిన పొరపాట్లతో భారత్‌ను రెచ్చగొట్టేలా చేసింది. తత్ఫలితమే పాక్ ప్రస్తుత పరిస్థితికి కారణం. గతంలో భారత్ పాక్ మధ్య అనేక సంఘర్షణలు జరిగాయి. కొన్ని సంఘర్షణలు యుద్ధాలకు దారితీసాయి. 1947– 48 మధ్య, 1965 లోను, 1971 లోను భారత్ పాక్ మధ్య తీవ్రమైన యుద్ధాలు జరిగాయి. ఇరు దేశాల మధ్య 1999లో కార్గిల్ యుద్ధం జరిగింది. భారత్‌తో తలపడిన ప్రతిసారి పాక్ పరాజయం పాలయింది. అయినా ఈ యుద్ధాల నుండి పాక్ గుణపాఠం నేర్చుకోలేదు. పైగా చైనా అండ చూసుకుని భారత్ సమగ్రతను దెబ్బకొట్టాలని పాక్ ప్రయత్నించడం సిగ్గుచేటు. గత నెలలో పవల్గాంలో ఉగ్రవాదులు అమాయకులను మతం పేరు చెప్పి చంపడాన్ని భారత్ తీవ్రంగా పరిగణించింది. పైగా భారత్‌కు హెచ్చరికలు జారీ చేసింది. ఇందుకు ప్రతీకార చర్యలు తీసుకుంటామని భారత ప్రభుత్వం ప్రతినబూనింది. పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లోకి చొచ్చుకుపోయిన భారత సైన్యం 9 ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేయడంతో సుమారు 100 మందికి పైగా కరడుగట్టిన ఉగ్రవాదులు హతమైనారు. ఈ దాడుల్లో కరడు గట్టిన తీవ్రవాది మసూద్ అజహర్ కుటుంబ సభ్యులంతా హతులవడం, కాందహార్ విమానం హైజాక్‌లోను, పార్లమెంట్, పఠాన్‌కోట్, పుల్వామా దాడుల్లోను ప్రధాన పాత్ర పోషించిన జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ ప్రముఖ నాయకుడు అబ్దుల్ రవూఫ్ అజార్ హతమవడం ఉగ్రవాదుల వెన్ను లో వణుకు పుట్టించింది.

భారత్ ఇంతటి సాహసానికి ఒడిగట్టదనుకున్న పాక్ నేలవిడిచి సాము చేసింది. ఎల్‌ఒసి వెంబడి పాక్ కాల్పులు జరుపుతున్నది. పాక్ భారత దేశంలోని 15 నగరాలను టార్గెట్ చేసింది. నార్త్ నుంచి వెస్టన్ సరిహద్దు వరకు భారత్ మిలిటరీని మట్టుపెట్టడానికి పాక్ ఆర్మీ ప్రయత్నించింది. పాక్ మిస్సైళ్ళు, డ్రోన్లు భారత్ ముందు నిలవలేకపోయాయి. భారత్ ఎయిర్ ఢిఫెన్స్ వ్యవస్థ పాక్ దాడులను తిప్పికొట్టింది. భారత్ ఎయిర్ డిఫెన్స్‌ను లక్ష్యంగా చేసుకున్న పాక్‌కు బుద్ధి చెప్పడానికి భారత్ కూడా పాక్ ఎయిర్ ఢిఫెన్స్ ను టార్గెట్ చేయడం స్వాగతించాలి. రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలకు సంబంధించిన ఒప్పందాన్ని అప్పట్లో అమెరికా వ్యతిరేకించి, ఆంక్షలు విధించింది. ఇప్పుడు పాక్‌ను తిప్పికొట్టడానికి రష్యా ఆయుధాలు ఉపకరిస్తున్నాయి. పాక్ ఎంత ప్రమాదకరమో, భారత్‌కు రక్షణ ఎంత ముఖ్యమో అమెరికా ఇప్పటికైనా తెలుసుకోవాలి. చైనా, అమెరికాల వద్ద పాకిస్తాన్ కొనుగోలు చేసిన యుద్ధ విమానాలను భారత్ గగనతలంలోనే పేల్చేసింది. ఈ చర్యతో పాకిస్తాన్ త్రివిధ దళాలు కకావికలమైనాయి. ఎల్‌ఒసి వద్ద (నియంత్రణ రేఖ) ఇరుదేశాల సైన్యం మోహరించి ఉంది. భారత్ సైనికుల సాహసానికి పాక్ సైన్యం ప్రతీకార చర్యలకు దిగినా, భారత్ వ్యూహాలకు దాయాది దేశం బెంబేలెత్తిపోతున్నది. ఆపరేషన్ సిందూర్ పేరుతో జరుగుతున్న పాక్ ప్రేరిత ఉగ్రవాదుల ఏరివేత కార్యక్రమం క్రమేపీ ఇరుదేశాల మధ్య తీవ్రమైన యుద్ధానికి దారితీసే ప్రమాదముంది. పాక్ ఆర్మీ, సివిలియన్స్ జోలికి పోకుండా కేవలం ఉగ్రవాద పోస్టులను నిర్వీర్యం చేయడానికే పరిమితమైన భారత్‌ను పాక్ రెచ్చగొట్టింది. ఉగ్రవాదులతో తమకు సంబంధం లేదని వాదిస్తున్న పాక్ నాయకులు, మిలిటరీ పెద్దలు ఆపరేషన్ సిందూర్‌లో హతులైన ఉగ్రవాదుల అంత్యక్రియలకు హాజరుకావడం, ఉగ్రవాద చర్యలకు సంఘీభావం ప్రకటించడం ద్వారా ప్రపంచం దృష్టిలో పాక్ దోషిగా నిలబడింది. ఉగ్రవాదులకు పాక్ ఇస్తున్న ప్రాధాన్యం గురించి ప్రత్యేకంగా ఇంతకంటే నిదర్శనమేముంటుంది? భారత్‌లోని పలు నగరాల ఎయిర్ పోర్టులను, ఎయిర్ బేస్ లను పాక్ టార్గెట్ చేసింది. యుద్ధ విమానాలతో విరుచుకుపడాలని ప్రయత్నించి, తప్పిదం చేసిన పాక్‌కు భారత్ తగిన గుణపాఠం చెప్పింది. లాహెూర్, కరాచీల్లో నిప్పుల వర్షం కురిసింది. జమ్మూకశ్మీర్, ఉద్దంపూర్‌లపై పాక్ క్షిపణి దాడులను భారత్ తిప్పికొట్టింది. లాహెూర్, ఇస్లామాబాద్, కరాచీ సియాల్ కోట్‌లను భారత్ టార్గెట్ చేసింది. పాక్ ఈ నగరాలను షట్‌డౌన్ చేసింది. పాక్ ప్రధాని పారిపోయినట్లుగా, బంకర్లలో దాకున్నట్టుగా వార్తలు వెలువడుతున్నాయి. భారత్ ప్రతీకారం ఈ విధంగా ఉంటుందని ఎవరూ ఊహించలేదు. టర్కీ తప్ప ప్రపంచదేశాలేవీ పాక్‌కు మద్దతుగా నిలిచే సాహసం చేయబోవు. ఇస్లామిక్ దేశాలు సైతం పాక్‌కు వ్యతిరేకంగా ఉన్నాయి. పాక్ దుర్మార్గాలు రుచించకపోవడమే కాకుండా భారత్‌తో గల వాణిజ్య సంబంధాలు కూడా ఇందుకు కారణం కావచ్చు. చైనా ప్రత్యక్షంగా పాక్‌కు మద్దతునీయకపోయినా, పరోక్ష సహకారం అందచేస్తుందనడంలో సందేహం లేదు. భారత్‌లో ఉగ్రవాదుల కార్యకలాపాలకు పాక్ మద్దతునిస్తున్నది. ఇందుకు పాక్ ఆక్రమిత కశ్మీర్ భూభాగం ఉగ్రవాదులకు స్వర్గధామంలా మారిందని భారత్ ఎప్పటి నుంచో ఐక్యరాజ్యసమితిలోను, ఇతర అంతర్జాతీయ సంస్థలకు మొరపెట్టుకుంటున్నా ప్రయోజనం లేకుండా పోయింది. జనరల్ జియా ఉల్ హక్ నుండి, ముషారఫ్ వర కు భారత్‌తో పాక్ పలు శాంతి ఒప్పందాలు చేసుకుంది. ఇరు దేశాల మధ్య సుహృద్భావం కోసం అప్పటి ప్రధాని వాజ్ పేయీ లాహెూర్ బస్సు యాత్ర కూడా చేపట్టారు. అయినా ప్రయోజనం లేకుండాపోయింది. అన్ని ఒప్పందాలను పాక్ తుంగలో తొక్కింది. సరిహద్దుల వద్ద కాల్పులకు తెగబడుతూ, కవ్వింపులకు పాల్పడుతూ జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులను చొప్పించడానికి నిరంతరం ప్రయత్నిస్తున్నది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కొంతకాలం కశ్మీర్‌లో అలజడులు చెలరేగినా, వాస్తవాన్ని అర్థం చేసుకున్న కశ్మీర్ యువత క్రమేపీ తమ జీవితాలను బాగు చేసుకోవడానికి, ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నిస్తూ, ఉగ్రవాదం పట్ల విముఖత ప్రదర్శిస్తున్నది.

# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే.....



శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ పండు శరీరానికి అవసరమైన ఎనర్జీ అందించే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను వెలుపలికి పంపడంలో సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి అవకాడో ఉపయోగపడుతుంది. ఆస్పరాగస్‌లో ఫైబర్, ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

# గిన్నెడు దానిమ్మ గింజలు తింటే...



ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో దానిమ్మ ముఖ్యమైనది. ఇది రక్త ప్రసరణకు, గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ ఆరోగ్యకరమైన పండు మాత్రమే కాదు సమతుల్య ఆహారం కూడా. రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యమైన పండు. దానిమ్మ ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తుంది. ఇది రక్త ప్రసరణకు, గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ ఆరోగ్యకరమైన పండు మాత్రమే కాదు సమతుల్య ఆహారం కూడా. రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యమైన పండు. అందుకే దానిమ్మ అత్యంత ఆరోగ్యకరమైన, పోషకమైన పండ్లలో ఒకటిగా పరిగణిస్తారు. ప్రతిరోజూ గిన్నె దానిమ్మ విత్తనాలు తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చర్మ కాంతిని మెరుగుపరుస్తుంది. పేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. దీనిలోని ఫైబర్, పోషకాలు గుండె ఆరోగ్యం, వాపు, జీర్ణక్రియపై సానుకూల ప్రభావాలను చూపుతాయి. దానిమ్మపండు పేగులకు మంచి ఆహారం.

ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. జలుబు, ఇన్ఫెక్షన్లను దూరంగా ఉంచుతుంది. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల ఇది చర్మంపై ప్రయోజనకరమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగులకు ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. ముఖ్యంగా దానిమ్మపండ్లలో ప్యూనికాలాజిన్లు, ఆంథోసైనిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్ నష్టం, ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తాయి. దానిమ్మలోని పాలీఫెనాల్స్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. వాపును తగ్గిస్తాయి.కణాలను దెబ్బతినకుండా కాపాడుతాయి. దానిమ్మ రసం రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దాని శోథ నిరోధక లక్షణాల కారణంగా ధమనులలో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. దానిమ్మపండు కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడం, రక్తపోటును తగ్గించడం, ధమనుల్లో ఫలకం ఏర్పడకుండా నిరోధించడం ద్వారా గుండె ఆరోగ్యంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది.

# ఈ టీ అందరికీ మంచిది కాదట..!



ప్రస్తుత రోజుల్లో మనలో చాలా మంది సాధారణ టీకి బదులు లెమన్ టీని ఎంచుకుంటున్నారు. ఇందులో ఉండే విటమిన్ జ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు, శరీరం డిటాక్స్ అవడంలో సహాయపడతాయనే నమ్మకం వల్ల దీని వినియోగం పెరుగుతుంది. అయితే కొన్ని ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు దీన్ని తాగడం వల్ల మరిన్ని సమస్యలు ఎదురవుతాయి. అలాంటి సందర్భాల్లో దీన్ని ఉపయోగించకపోవడం మంచిది. పుల్లటి వాటితో పడని వాళ్లు జాగ్రత్తగా ఉండాలి. కొందరికి నిమ్మకాయ, పుల్లటి రుచులు పడవు. తిన్న వెంటనే చర్మం ఎర్రగా అవ్వడం, పొడిబారడం, ఊపిరి తీసుకోవడంలో కష్టం కలగడం లాంటివి జరగవచ్చు. ఇది అలెర్జీ అని గుర్తుపెట్టుకోవాలి. అలాంటి వాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఒంట్లో సమస్యలు ఎక్కువ అవుతాయి. ఎసిడిటీతో బాధపడుతున్నవారు.. పొట్టలో మంట ఎక్కువగా ఉండేవాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఆ మంట ఇంకా ఎక్కువయ్యే ఛాన్స్ ఉంది. దానివల్ల జిడ్డుగా అనిపించడం, బాగోలేనట్టు ఉండటం లాంటి ఇబ్బందులు ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు పొట్టలో మంటను పెంచుతుంది.

పళ్లు బలహీనంగా ఉన్నవాళ్లు ఈ టీ తాగకూడదు. నిమ్మరసంలో ఉండే పులుపు నిమ్మకాయ టీలో కూడా ఉంటుంది. దాని ఎఫెక్ట్ నేరుగా పళ్ల మీద ఉండే పొర (ఎనామిల్) మీద పడుతుంది. దీనివల్ల పళ్లు బలహీనంగా అవ్వడం, తియ్యటివి, చల్లటివి తింటే నొప్పి రావడం లాంటి సమస్యలు వస్తాయి. ముందే పళ్లు బాగోలేకపోతే ఈ టీ తాగడం వల్ల ఈ సమస్యలు ఇంకా ఎక్కువయ్యే అవకాశం ఉంది. మైగ్రేన్ తలనొప్పి ఉన్నవాళ్లు ఇది తాగితే మంచిది కాదు. నిమ్మకాయ టీలో ఉండే టైరమైన్ అనే పదార్థం కొందరికి మైగ్రేన్ తలనొప్పి వచ్చేలా చేస్తుంది. మైగ్రేన్ ఉన్నవాళ్లు ఇది తాగితే తలనొప్పి ఎక్కువ అవుతుంది. దానివల్ల రోజు చేసే పనుల్లో కూడా ఇబ్బంది వస్తుంది. పేగులో పుండ్లు (అల్సర్లు) ఉన్నవాళ్లు నిమ్మకాయ టీ తాగితే మంట, నొప్పి ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు ఆ పుండ్లను బాగా ఇబ్బంది పెడుతుంది. దీని వల్ల మరింత అసౌకర్యం కలగవచ్చు.కిడ్నీలో రాళ్లు ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. నిమ్మకాయ టీలో ఉండే ఆక్సలేట్ అనే పదార్థం కిడ్నీలో మళ్లీ రాళ్లు వచ్చేలా చేయొచ్చు.


# గుండె పదిలంగా ఉండాలంటే..



రాత్రి నిద్రకు ముందు పాలను తాగడం అనేది చాలా మందికి ఆరోగ్యకరమైన అలవాటు. అయితే ఈ పాలకు ఖర్జూరం కలిపితే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. పాలు, ఖర్జూరం రెండూ శరీరానికి అవసరమైన పోషకాలు కలిగి ఉంటాయి. వీటిని కలిపి తీసుకోవడం వల్ల శక్తి పెరుగుతుంది, ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఖర్జూరం సహజంగా శక్తివంతమైన పండు. దీనిలో విటమిన్ ఌా, దీ, జ లాంటి పోషకాలు, అలాగే ఐరన్, పొటాషియం, మాంగనీస్ వంటి మినరల్స్ అధికంగా ఉంటాయి. ఖర్జూరాన్ని కొంత సమయం నానబెట్టి తీసుకోవడం వల్ల ఈ పోషకాలు మరింత శక్తివంతంగా శరీరంలో చేరవచ్చు. ఇది మన రోగనిరోధక శక్తిని పెంచడంలో ఎంతో సహాయపడుతుంది. పాలు, ఖర్జూరం కలిపి తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా మారతాయి. వయస్సు పెరిగే కొద్దీ ఎముకల బలహీనత, కీళ్ళ నొప్పులు వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తాయి. అప్పుడు ఈ పాలు, ఖర్జూరం కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఖర్జూరంలో ఉండే మాంగనీస్, కాల్షియం, ఫాస్ఫరస్ వంటి మూలకాలు ఎముకల పటుత్వాన్ని పెంచుతాయి. పాలు అందించే ప్రోటీన్, కాల్షియంతో కలిపి ఈ మూలకాలు ఎముకలకు కావలసిన బలాన్ని ఇస్తాయి.ఖర్జూరం, పాలు కలిసి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చర్మంపై ఎలర్జీలు, మంటలు, పొడిబారిన సమస్యలు ఉంటే.. ఈ పాలు, ఖర్జూరం కలిపి తీసుకోవడం వల్ల ఉపశమనం పొందవచ్చు. ఖర్జూరంలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.. పాలు అందించే లాక్టిక్ ఆమ్లం చర్మాన్ని శుభ్రపరుస్తుంది. ఈ రెండు కలిపి తీసుకోవడం వల్ల చర్మం మెరుస్తుంది.

పాలు, ఖర్జూరం కలిపి తీసుకోవడం వల్ల కండరాలు బలపడతాయి. ఈ రెండింటిలో ఉండే ప్రోటీన్ శరీరానికి అవసరమైన పోషకాన్ని అందించి కండరాల పునరుద్ధరణను వేగవంతం చేస్తుంది. ముఖ్యంగా శారీరక శ్రమ చేసిన తర్వాత పాలు, ఖర్జూరం కలిపి తీసుకోవడం వల్ల శరీరం కోల్పోయిన శక్తిని తిరిగి పొందుతుంది. పాలతో ఖర్జూరం తీసుకోవడం వలన రక్తప్రసరణ మెరుగుపడుతుంది. ఇది హృదయ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తప్రసరణ పెరగడంతో శరీరంలోని అన్ని అవయవాలకు ఆక్సిజన్ సమర్థంగా అందుతుంది. దీని వల్ల శక్తి స్థాయి పెరుగుతూనే.. ముఖానికి సహజమైన కాంతి కూడా వస్తుంది. ఇలా పాలతో ఖర్జూరం కలిపి తాగడం ద్వారా శరీరానికి శక్తి, ఆరోగ్యం, అందం అందుతాయి.

# రాత్రిళ్లు పదేపదే మెలకువ వస్తుందా?




ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. మన ఆరోగ్యానికి రాత్రి నిద్ర చాలా ముఖ్యం. మంచి నిద్ర మనల్ని రోజంతా ఉత్సాహంగా ఉంచుతుంది. కానీ ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. అంతే కాకుండా నిద్రలో విశ్రాంతి లేకపోవడం కూడా ఒక సాధారణ సమస్యగా మారింది. ఇలాంటి కారణాల వల్ల శరీరానికి అవసరమైన నిద్ర లభించదు. ఇవన్నీ మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. రాత్రి సరిగ్గా నిద్రపోకపోవడానికి ఈ కింది అలవాట్లే కారణమని నిపుణులు అంటున్నారు. మన శరీరానికి మంచి ఆహారం, వ్యాయామంతో పాటు, మంచి నిద్ర కూడా చాలా ముఖ్యం. సరైన నిద్ర కారణంగానే మంచి ఆరోగ్యం సాధ్యమవుతుంది. మన మెదడు సరిగ్గా పనిచేయడానికి నిద్ర కూడా అవసరం. మీరు సరిగ్గా నిద్రపోకపోతే అది మీ శరీరం, మనస్సుపై ప్రభావం చూపుతుంది. ఈ రకమైన అభ్యాసం అనేక రకాల వ్యాధులకు దారితీస్తుంది. వీటిలో గుండె జబ్బులు, ఊబకాయం, మధుమేహం, మూత్రపిండాల వ్యాధి, మెదడు సంబంధిత వ్యాధులు, అలాగే అల్జీమర్స్, చిత్తవైకల్యం, ఆందోళన, నిరాశ వంటి తీవ్రమైన సమస్యలు ఉన్నాయి. వీటన్నింటినీ నివారించడానికి రాత్రిపూట నిద్రపోవడం చాలా అవసరం. రాత్రిపూట సరిగ్గా నిద్రపోకపోవడానికి నాలుగు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటి కారణం టీవీ, మొబైల్ లేదా ల్యాప్‌టాప్ ఎక్కువగా చూడటం, రెండవది మొబైల్ వాడటం లేదా రాత్రి పొద్దుపోయే వరకు ల్యాప్‌టాప్‌లలో పనిచేయడం.

మూడవది పడుకునే ముందు నీరు లేదా ఇతర ద్రవాలు తాగడం వల్ల కూడా నిద్రకు అంతరాయం కలుగుతుంది. ఈ రకమైన అలవాట్ల వల్ల, మీరు రాత్రిపూట తరచుగా మూత్ర విసర్జనకు వెళ్ళవలసి వస్తుంది. ఇలాంటి సదర్భంలో బాగా నిద్ర పట్టదు. అదనంగా రాత్రిపూట ఎక్కువగా తినడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. నాల్గవది శరీరంలో విటమిన్ డి లేకపోవడం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోకపోవడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. ఇంకా నిద్రలేమి, స్లీప్ అప్నియా, రెస్ట్‌లెస్ లెగ్ సింద్రోమ్ వంటి నిద్ర సంబంధిత పరిస్థితులు కూడా నిద్రలేమికి ముఖ్యమైన కారణాలు.

# నెలరోజుల పాటు ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ ఆకులు తింటే.....!

పుదీనా ఆకులలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో నాలుగైదు పుదీనా ఆకులు నమిలితే లెక్కలేన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. పుదీనా ఆకులలో యాంటీఆక్సిడెంట్లు, ఫైటోన్యూట్రియెంట్లు పుష్కలంగా ఉంటాయి. వాటిలో విటమిన్ ఎ, విటమిన్ సి మరియు బి-కాంప్లెక్స్, భాస్వరం, కాల్షియం, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. పుదీనా ఇనుము, పొటాషియం, మాంగనీస్ గొప్ప వనరులలో ఒకటి. వీటన్నింటితో పాటు ఈ ఆకులలో తక్కువ కేలరీలు, తక్కువ మొత్తంలో ప్రోటీన్, కొవ్వు ఉంటాయి. పుదీనా జీర్ణ సంబంధిత సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అజీర్ణం, కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి పుదీనా ఆకులతో చేసే వైద్యం ఉపశమనం కలిగిస్తుంది. పుదీనాలో ఉండే మెంథాల్ అనే సమ్మేళనం కడుపులోని కండరాలను సడలించి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే, భోజనం తర్వాత ఒక కప్పు పుదీనా టీ తాగితే ఆహారం తేలికగా జీర్ణమవుతుంది. కడుపులో అసౌకర్యం తగ్గుతుంది. వికారం, వాంతులు వంటి సమస్యలను కూడా పుదీనా తగ్గిస్తుంది. బస్సు, కార్లు వంటి ప్రయాణాల్లో వికారంగా అనిపించేవారు పుదీనా ఆకులను నమలడం లేదా పుదీనా టీ తాగడం మంచిది. జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి శ్వాసకోశ సమస్యలకు పుదీనా ఒక సహజ ఔషధంలా పనిచేస్తుంది. పుదీనాలో ఉండే మెంథాల్ ముక్కు దిబ్బడను తగ్గిస్తుంది, శ్వాసనాళాలను తెరిచి, శ్వాస తీసుకోవడాన్ని సులభతరం చేస్తుంది. ఆస్తమాతో బాధపడేవారికి కూడా పుదీనా ఉపశమనం కలిగిస్తుంది. పుదీనా ఆకుల ఆవిరి పీల్చడం లేదా పుదీనా నూనెను ఛాతీకి, వీపుకు రాయడం వల్ల శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. పుదీనా సువాసన మనస్సుకు ప్రశాంతతను కలిగిస్తుంది. పుదీనా వాసన పీల్చడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి, మానసిక స్థితి మెరుగుపడుతుంది. ఒత్తిడితో కూడిన రోజు తర్వాత పుదీనా టీ తాగితే లేదా పుదీనా నూనెతో మర్దన చేసుకుంటే మీరు రిలాక్స్ అవుతారు. పుదీనా నూనెను అరోమాథెరపీలో ఉపయోగిస్తారు. వాటిలో విటమిన్ ఎ, విటమిన్ సి మరియు బి-కాంప్లెక్స్, భాస్వరం, కాల్షియం, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. పుదీనా ఇనుము, పొటాషియం, మాంగనీస్ గొప్ప వనరులలో ఒకటి. వీటన్నింటితో పాటు ఈ ఆకులలో తక్కువ కేలరీలు, తక్కువ మొత్తంలో ప్రోటీన్, కొవ్వు ఉంటాయి. పుదీనా జీర్ణ సంబంధిత సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అజీర్ణం, కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి పుదీనా ఆకులతో చేసే వైద్యం ఉపశమనం కలిగిస్తుంది.

# పుచ్చకాయ ఆరోగ్య ప్రయోజనాలు...!



వేసవిలో పుచ్చకాయ తినడం ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుందనే సంగతి అందరికీ తెలిసిందే. పుచ్చకాయ మాత్రమే కాదు.. దాని గింజలు, దాని తొక్క కూడా ఆరోగ్యానికి మరింత ప్రయోజనకరంగా ఉంటాయి. ఇందులో హాని కంటే ఎక్కువ మేలు చేసే కారకాలు అధికంగా ఉంటాయట. వేసవిలో పుచ్చకాయ తినడం ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుందనే సంగతి అందరికీ తెలిసిందే. పుచ్చకాయ మాత్రమే కాదు.. దాని గింజలు, దాని తొక్క కూడా ఆరోగ్యానికి మరింత ప్రయోజనకరంగా ఉంటాయి.

ఇందులో హాని కంటే ఎక్కువ మేలు చేసే కారకాలు అధికంగా ఉంటాయి. పుచ్చకాయ తినంగా మిగిలిన తొక్క మీరూ వృధాగా పారవేస్తున్నారా? ఇకపై అలా చేయకండి. ఎందుకంటే.. దీన్ని అందానికి మెరుగులు దిద్దడానికి ఉపయోగించవచ్చు. ముఖ్యంగా వేసవిలో వేడికి చర్మం కమిలిపోయి నలుగు రంగులోకి మారుతుంది. ఇలాంటప్పుడు పుచ్చకాయ తొక్కలోని తెల్లటి భాగాన్ని చర్మనికి వినియోగిస్తే.. చర్మం పూర్వపు రంగును సంతరించుకుంటుంది. దీనిని ఎలా వినియోగించాలంటే.. మిక్సర్‌లో పుచ్చతొక్కలను వేసి బ్లెండ్ చేసుకోవాలి. ఇప్పుడు ఆ రసాన్ని ముఖం, చేతులు, కాళ్ళపై రాసుకోవాలి. కొద్దిసేపు అలాగే ఉంచి, ఆ తర్వాత కడిగేయాలి. ఇలా చేయడం వల్ల ఎండ వల్ల ఏర్పడిన టాన్ మాయమై తాజాదనం వస్తుంది. ఇలా కనీసం వారానికి రెండుసార్లు చేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది.


# మే 15 వరకు పౌర విమానాల రాకపోకలపై ఆంక్షలు..



ఆపరేషన్ సిందూర్ కింద పాకిస్తాన్‌పై కొనసాగుతున్న చర్యల మధ్య భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది . దేశవ్యాప్తంగా 32 విమానాశ్రయాలను గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. పాకిస్తాన్ చేస్తున్న క్షిపణి, డ్రోన్ దాడులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఆపరేషన్ సిందూర్ కింద పాకిస్తాన్‌పై కొనసాగుతున్న చర్యల మధ్య భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది . దేశవ్యాప్తంగా 32 విమానాశ్రయాలను గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. పాకిస్తాన్ చేస్తున్న క్షిపణి, డ్రోన్ దాడులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అయితే, దేశవ్యాప్తంగా 24 విమానాశ్రయాలలో విమాన కార్యకలాపాలు శనివారం (మే 10) వరకు మూసివేస్తున్నట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ గురువారం (మే 8) ప్రకటించింది. కానీ పాకిస్తాన్ నుండి నిరంతర దాడులు జరిగిన తరువాత, కేంద్ర ప్రభుత్వం తేదీని పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. మే 15 వరకు కేంద్ర ప్రభుత్వం మూసివేయాలని నిర్ణయించిన 24 విమానాశ్రయాలలో చండీగఢ్, శ్రీనగర్, అమృత్సర్, లూథియానా, భుంటార్, కిషన్‌గఢ్, పాటియాలా, సిమ్లా, జైసల్మేర్, పఠాన్‌కోట్, జమ్మూ, బికనీర్, లేహ్, పోర్‌బందర్ సహా అనేక ఇతర విమానాశ్రయాలు ఉన్నాయి. ఈ విమానాశ్రయాలన్నీ భారతదేశం-పాకిస్తాన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న నగరాల్లో ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితిలో, భద్రత దృష్ట్యా ఇవన్నీ మూసివేయడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. భారతదేశం-పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న వివాదం దృష్ట్యా, అనేక విమానయాన సంస్థలు ప్రయాణీకులకు ప్రయాణ సలహాను జారీ చేశాయి. విమానాశ్రయ మూసివేతలు, పెరిగిన భద్రతా ప్రోటోకాల్‌ల గురించి ప్రయాణీకులు తమను తాము అప్‌డేట్ చేసుకోవాలని కోరుతూ కంపెనీలు సలహాలు జారీ చేశాయి. ఎయిర్ ఇండియా శుక్రవారం (మే 9) సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఒ పోస్ట్‌ను షేర్ చేసింది.

"విమానయాన అధికారులు జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, దేశవ్యాప్తంగా అనేక విమానాశ్రయాల మూసివేత ప్రస్తుతానికి కొనసాగుతుంది. ఇంతలో, జమ్మూ, శ్రీనగర్, లేహ్, జోధ్‌పూర్, అమృత్సర్, చండీగఢ్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే అన్ని విమానాలు గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు రద్దు చేయబడ్డాయి" అని ఎయిర్‌లైన్ కంపెనీ పోస్ట్‌లో రాసింది. "ప్రస్తుత సమయంలో, ప్రయాణానికి చెల్లుబాటు అయ్యే టిక్కెట్లను కలిగి ఉన్న వినియోగదారులందరికీ ప్రయాణ మార్పు లేదా టికెట్ రద్దుపై పూర్తి వాపసు విషయంలో ధరపై ఒకేసారి తగ్గింపు ఇవ్వడం జరుగుతుంది" అని కంపెనీ పేర్కొంది.

## ఎఫ్‌ఎంసిజి అమ్మకాల్లో మందగమనం



రోజవారి అవసరాల కోసం అత్యంత ఎక్కువగా ఉపయోగించే ఎఫ్‌ఎంసిజి అమ్మకాలు మందగించాయి. ప్రస్తుత ఏడాది మార్చితో ముగిసిన త్రైమాసికంలో వీటి విక్రయాలు ఏకంగా 5.1 శాతం క్షీణించాయని నీల్సన్‌ఐక్యూ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. పానియాలు, కస్మోటిక్స్, ప్యాకేజింగ్ ఫుడ్, క్లీనింగ్ ఉత్పత్తులు, పెన్నులు, పెన్సిళ్ల తదితర ఉత్పత్తులు ఎఫ్‌ఎంసిజి రంగంలోకి వస్తాయి. తక్కువ విలువ కలిగి ఎక్కువగా అమ్ముడయ్యే ఈ ఉత్పత్తుల అమ్మకాలు 2024 ఇదే మార్చి త్రైమాసికంలో 6.1 శాతం వృద్ధిని సాధించాయి. గడిచిన ఐదు త్రైమాసికాల నుంచి వీటి వృద్ధి సన్నగిల్లిందని నీల్సన్ రిపోర్ట్ పేర్కొంది. గ్రామీణ మార్కెట్ పట్టణ మార్కెట్ కంటే వేగంగా వద్ధి చెందుతూనే ఉంది. ఈ మార్కెట్ పట్టణాల కంటే గ్రామీణంలో ఎక్కువగా పెరుగుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లోనూ అమ్మకాలు అంతంత మాత్రంగానే నమోదయ్యాయి.

"2024 తొలి త్రైమాసికంలోని డిమాండ్‌తో పోల్చితే 2025 ప్రథమ త్రైమాసికంలో గ్రామీణ వినియోగదారుల డిమాండ్ స్వల్పంగా పెరిగింది. పట్టణ మార్కెట్లతో పోల్చితే గ్రామీణ మార్కెట్లే మెరుగ్గా ఉన్నాయి. ముఖ్యంగా ద్రవ్యోల్బణం పెరుగుదల, మార్కెట్లలో మార్పుల వల్ల చిన్న సంస్థలు, అన్‌బ్రాండెడ్ సంస్థలు రెండంకెల వృద్ధిని నమోదు చేశాయి. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన మార్చి త్రైమాసికంలో అహార వినియోగ వృద్ధి 6 శాతం నుంచి 4.9 శాతానికి పడిపోయింది. గృహ, వ్యక్తిగత సంరక్షణ విభాగం అమ్మకాల్లో 5.7 శాతం పెరుగుదల చోటు చేసకుంది. అయితే.. గతేడాది మార్చి త్రైమాసికంలో 10.8 శాతం వృద్ధితో పోల్చితే చాలా తక్కువ." అని నీల్సన్‌ఐక్యూ రిపోర్ట్ పేర్కొంది.

## పాకిస్తాన్‌కు అంతర్జాతీయ రుణ సంస్థల నుంచి భారీగా అప్పు..!




గతంలో తీసుకున్న అప్పులను పాక్ సక్రమంగా వినియోగించులేదని ఆరోపించింది. ఐఎంఎఫ్ నుంచి నిధులు వస్తూ ఉంటే.. పాక్ వాటిని సైన్యానికి, ప్రభుత్వ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదుల కోసం వినియోగిస్తుందని భారత్ ధ్వజమెత్తింది. ఆ నిధులను పాక్ సక్రమంగా వినియోగించి ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉండేదని చెప్పుకొచ్చింది భారత్. అంతర్జాతీయ ద్రవ్య నిధి ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ (×వీఫ్) చివరకు పాకిస్తాన్‌కు రుణం ఇచ్చేందుక అంగీకరించింది.

1 బిలియన్ డాలర్ల(మన కరెన్సీలో దాదాపు రూ.8540 కోట్లు.)అదే పాకిస్థాన్ కరెన్సీలో దాదాపు రూ.28 వేల కోట్ల రుణం అందించడానికి అంగీకరించింది. ఐఎంఎఫ్ పాకిస్తాన్‌కు రుణాలు అందించటంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రుణ ప్రతిపాదనను ఓటింగ్‌కు ఉంచినప్పుడు భారతదేశం మాత్రమే ఆ ఓటింగ్‌కు దూరంగా ఉంది. ఐఎంఎఫ్ నిర్ణయాన్ని వ్యతిరేకించడానికే భారతదేశం ఈ నిర్ణయం తీసుకుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ కింద ఇవ్వదలచిన 700 కోట్ల డాలర్లలో 100 కోట్ల డాలర్ల విడుదల, కొత్త అప్పు కింద మరో 130 కోట్ల డాలర్లు.. మొత్తం కలిపి 230 కోట్ల డాలర్ల రుణం ఇచ్చే ప్రతిపాదనలను పరిశీలించేందుకు ఐఎంఎఫ్ శుక్రవారం బోర్డు మీటింగ్ నిర్వహించింది. కానీ, పాక్ అప్పు ఇచ్చే విషయంలో ఓటింగ్‌కు దూరంగా ఉండటం ద్వారా భారతదేశం తీవ్ర అసమ్మతిని వ్యక్తం చేసింది. అధికారికంగా తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసింది. గత35 ఏళ్లలో 28 సార్లు పాక్ అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి రుణాలు తీసుకుందని, గడిచిన ఐదేళ్లలో నాలుగు ఐఎంఎఫ్ ప్రోగ్రామ్‌లు పాక్‌లో అమలయ్యాయని గుర్తుచేసింది. కానీ, ఆ రుణాలు ఇచ్చే సమయంలో ఐఎంఎఫ్ పెట్టే షరతులకు కట్టుబడి ఉండడంలో, వాటిని అమలు చేయడంలో మాత్రం పాక్‌కు ఎప్పుడు కట్టుబడి లేదని, ఈ విషయాల్లో పాక్‌కు ఎక్కడా మంచి రికార్డు లేదని భారత్ ధ్వజమెత్తింది. గతంలో తీసుకున్న అప్పులను పాక్ సక్రమంగా వినియోగించులేదని ఆరోపించింది. ఐఎంఎఫ్ నుంచి నిధులు వస్తూ ఉంటే.. పాక్ వాటిని సైన్యానికి, ప్రభుత్వ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదుల కోసం వినియోగిస్తుందని భారత్ ధ్వజమెత్తింది. ఆ నిధులను పాక్ సక్రమంగా వినియోగించి ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉండేదని చెప్పుకొచ్చింది భారత్.

## దిగివస్తోన్న బంగారం ధర...



నింగికంటిన బంగారం ధరలు క్రమంగా దిగివస్తోన్నాయి. అమెరికా, చైనా మధ్య టారిఫ్ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం సహా రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ముగియనుందనే అంచనాలు పసిడి తగ్గుదలకు దోహదం చేస్తోన్నాయి. ఈ నేపథ్యంలో గురువారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.2,160 తగ్గి రూ.95,880కి దిగివచ్చింది. గుడ్‌రిటర్న్ సమాచారం ప్రకారం.. 22 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.2,000 దిగివచ్చి రూ.87,900గా పలికింది. 10 రోజుల్లో పసిడి ధర దాదాపు రూ.5వేల మేర తగ్గింది. ఇటీవల తులం బంగారం ధర రూ.1 లక్ష దాటిన విషయం తెలిసిందే. కిలో వెండిపై రూ.2,000 తగ్గి రూ.98,000గా నమోదయ్యింది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లోనూ బంగారం ధర దిగివస్తోంది. ఔన్సు ధర 3,236.94 డాలర్ల వద్ద నమోదయ్యింది. ఆల్‌టైం గరిష్ట స్థాయి 3,500 డాలర్ల నుంచి నుంచి 7 శాతం మేర తగ్గి 3,232 వద్ద పలికింది. ప్రపంచ మార్కెట్‌లో గడిచిన ఏడాది కాలంలో బంగారం ధర దాదాపు 40 శాతం పెరిగింది. అంతర్జాతీయ పరిణామాలకు తోడు డాలర్ విలువ బలపడుతుండటం కూడా పసిడి ధర తగ్గడానికి కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ద్రవ్యోల్బణంపై ఆందోళనలు, ట్రంప్ టారిఫ్‌లు, ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు పెద్ద ఎత్తున కొనుగోళ్లు తదితర అంశాలు బంగారం ధరలకు ఆజ్యం పోశాయి. నింగికంటిన బంగారం ధరల వల్ల ఈ ఏడాది జనవరి మార్చి త్రైమాసికంలో భారత్‌లో పసిడి డిమాండ్ 15 శాతం తగ్గిందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యుజిసి) బుధవారం ఓ రిపోర్ట్‌లో వెల్లడించిన విషయం తెలిసిందే. ఆ మూడు నెలల కాలంలో బంగారం అమ్మకాలు 118.1 టన్నులకు పడిపోయాయి. పెట్టుబడుల డిమాండ్ మాత్రం 7 శాతం పెరిగి 46.7 టన్నులుగా చోటు చేసుకుంది. ఇదే సమయంలో అభరణాల డిమాండ్ ఏకంగా 25 శాతం క్షీణించి 71.4 మెట్రిక్ టన్నులకు క్షీణించింది. 2009 తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి కావడం విశేషం.

## వ్యాపారంలో విజయానికి పంచతంత్రం..

### వారెన్ బఫెట్ చెప్పిన ఐదు సూత్రాలు



ప్రతి ఒక్కరూ తాము ఉన్నత స్థాయికి ఎదగాలని, డబ్బులు బాగా సంపాదించాలని, వ్యాపారంలో ప్రగతి సాధించాలని కోరుకుంటారు. ఆ లక్ష్యాలను నెరవేర్చుకోవడానికి రేయింబవళ్లు కష్టపడతారు. వారిలో కొందరు విజయతీరాలకు చేరుకుంటారు. మరికొందరు మధ్యలోనే ఆగిపోతారు. ఏదైనా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి క్రమశిక్షణ, ఓర్పు, సహనం, ముందు చూపు అవసరం. మన కళ్ల ముందే విజయాలు సాధించిన వ్యక్తులు మనకు ఆదర్శంగా నిలుస్తారు. వారిలో అమెరికాకు చెందిన వ్యాపారవేత్త వారెన్ బఫెట్ ఒకరు. ఆయన పెట్టుబడి దారుడు, పరోపకారి, బెర్క్ షైర్ హాత్ వే కంపెనీ చైర్మన్. ప్రపంచంలోని అత్యంత ధనవంతుల్లో ఒకరు. మంచి పెట్టుబడులు పెట్టాలంటే తెలుసుకోవాల్సిన ఐదు విషయాలను ఆయన వెల్లడించారు. మూలధనాన్ని రక్షించుకోవడం పెట్టుబడిదారుల ప్రధాన బాధ్యతని బఫెట్ తెలిపారు. డబ్బును పోగొట్టుకుంటే మీరు రేసులో వెనుకబడిపోతారు. దాని నుంచి కోలుకోవడం కష్టంగా మారుతుంది. ఒక స్టాక్ లో 50 శాతం నష్టపోతే, మరో దానిలో లాభాలు సంపాదించాలి. ముఖ్యంగా పెట్టుబడిలో నష్టాలను నివారించడానికి కష్టబడి పనిచేయడమే సరైన మార్గమని ఆయన నమ్మకం. ఎక్కువ డబ్బులు పెట్టి ఒక మంచి కంపెనీని కొనడం కంటే, తక్కువ డబ్బులతో మధ్యస్త కంపెనీ కొనడం ఉత్తమమని బఫెట్ చెబుతారు. దీని వల్ల తక్కువ ధరకు నాణ్యత కలిగిన కంపెనీలో పెట్టుబడి పెట్టే అవకాశం కలుగుతుంది. ఇది వ్యాపార రంగంలో పెద్ద మార్పును తీసుకువస్తుంది. దీర్ఘకాలంలో లాభాల బాటలో పయనించే అవకాశం కలుగుతుంది. భావోద్వేగాలను దూరంగా ఉండడం పెట్టుబడి దారుడి ప్రధాన లక్షణం. దీనినే బఫెట్ వ్యతిరేక పెట్టుబడి కళగా అభివర్ణించారు. మార్కెట్ బాగున్నప్పుడు ధరలు పెరుగుతాయి. దీని వల్ల నష్టాలు కలుగుతాయి. అయితే భయాందోళనలు తలెత్తినప్పుడు స్టాక్ ల ధరల తగ్గే అవకాశం ఉంది.

ఆ సమయంలో మంచి డీల్ లను అందుకోవచ్చు. పెట్టుబడిదారుడికి ఓర్పు అనేది చాలా అవసరం. పెట్టుబడి పెట్టిన వెంటనే లాభాల కోసం ఆలోచించడం సరి కాదు. మంచి కంపెనీలో ఏళ్ల తరబడి డబ్బులను నిల్వ ఉంచాలి. అసహనంగా ఉండే వారు తరచూ అధిక ధరలకు స్టాక్ లను కొనుగోలు చేసి, మార్కెట్లు పెరిగినప్పుడు తక్కువ ధరకు అమ్మేస్తారు. తద్వారా ఓపికతో వేచి ఉండే ఇన్వెస్టర్లు లాభాలు పొందుతారు. డబ్బులను సంపాదించడానికి నిరంతరం కొత్త మార్గాలను అన్వేషించాలి. ఒక రకంగా చెప్పాలంటే నిద్ర పోతున్నప్పుడు కూడా డబ్బు సంపాదించడానికి మార్గం ఆలోచించాలి. లేకపోతే మీరు చనిపోయే వరకూ పని చేస్తూనే ఉంటారని వారెన్ బఫెట్ చెప్పారు. అంటే స్టాక్ లు, డివిడెంట్లు, మ్యూచువల్ ఫండ్స్ లో డబ్బులను ఇన్వెస్ట్ చేయాలి. మీరు నిద్రపోతున్నప్పుడు కూడా అవి పెరుగుతూనే ఉంటాయి. కొత్త మార్గాలను అన్వేషించడం పెట్టుబడి దారుడికి చాలా అవసరం.

## పాకిస్థాన్‌లో చమురు సంక్షోభం..

### రాజధానిలో పెట్రోల్ బంకులు క్లోజ్..




భారత్ దాడితో కుదేలవుతున్న పాక్‌ను ఇప్పుడు చమురు కొరత వేధిస్తోంది. ఇస్లామాబాద్ రాజధాని టెరిటరీ అడ్మినిస్ట్రేషన్ రాజధాని నగరంలోని అన్ని పెట్రోల్, డీజిల్ ఫిల్లింగ్ స్టేషన్లను రాబోయే 48 గంటల పాటు పూర్తిగా మూసివేయాలని తక్షణ ఉత్తర్వు జారీ చేసింది. భారత వైమానిక దాడులతో ఉక్కిరిబిక్కిరి అవుతోన్న పాక్‌కు మరో సంక్షోభం వచ్చిపడింది. భారత్ దాడితో కుదేలవుతున్న పాక్‌ను ఇప్పుడు చమురు కొరత వేధిస్తోంది. ఇస్లామాబాద్ రాజధాని టెరిటరీ అడ్మినిస్ట్రేషన్ రాజధాని నగరంలోని అన్ని పెట్రోల్, డీజిల్ ఫిల్లింగ్ స్టేషన్లను రాబోయే 48 గంటల పాటు పూర్తిగా మూసివేయాలని తక్షణ ఉత్తర్వు జారీ చేసింది. శనివారం ఉదయం 6 గంటల నుంచి 48 గంటల పాటు ఇస్లామాబాద్‌లోని అన్ని పెట్రోల్ బంకులను మూసివేస్తున్నట్టుగా అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. అయితే, పెట్రోల్ బంకులు మూసి వేయడానికి గల కారణాలు ఏంటనే విషయంపై స్పష్టమైన వివరాలు మాత్రం తెలిసి రాలేదు. కాగా, పాక్‌లోని 4 ఎయిర్ బేస్‌లపై భారత్ దాడి చేసింది. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమయ్యాయి.

## 3,300కుపైగా కంపెనీల పేర్లు తొలగింపు!




కంపెనీల చట్టం కింద నమోదైన కంపెనీల సంఖ్య తగ్గనుంది. ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు లేనందున తమ పేర్లు తొలగించాలని 3,300కు పైగా కంపెనీలు కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రి త్వ శాఖకు దరఖాస్తు చేశాయి. దీనిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని వివిధ రాష్ట్రాల రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (ఆర్‌ఓసీ) పత్రికల్లో నోటిఫికేషన్లు జారీ చేశాయి. కంపెనీల చట్టంలోని సెక్షన్ 248 (2) ప్రకారం ఏదైనా కంపెనీ నమోదైన ఏడాదిలోగా వ్యాపారం ప్రారంభించక పోయినా లేదా ఒక ఆర్థిక సంవత్సరం తర్వాత వరుసగా రెండేళ్ల పాటు ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు చేయకపోయినా ఆ కంపెనీ తమ పేరును రికార్డుల నుంచి తొలగించమని కోరవచ్చు. అయితే అందుకు వాటాదారుల్లో 75 శాతం మంది ఆమోదం కావాలి. మహారాష్ట్ర నుంచే ఎక్కువ: తమ పేర్లను రికార్డుల నుంచి తొలగించమని మహారాష్ట్ర నుంచే ఎక్కువ కంపెనీలు కోరాయి. ఆ రాష్ట్రం నుంచి దీనికి సంబంధించి 700కు పైగా కంపెనీల నుంచి విజ్ఞప్తులు అందాయి. ఢిల్లీ (500) కర్నాటక (350) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ నుంచి కూడా రెండేసి వందల కంపెనీలు ఇందుకోసం విజ్ఞప్తి చేశాయి. ఈ ఏడాది మార్చి నెలాఖరు నాటికి దేశంలో 28,52,449 కంపెనీలు నమోదై ఉండగా అందులో 18,50,932 కంపెనీలు మాత్రమే చురుగ్గా పని చేస్తున్నాయి.

# అత్తరు సాయిబు బయటకు వచ్చాడు



ఒక హిట్టు లేదా ఫ్లాపుని బట్టి డైరెక్టర్ సత్తాని అంచనా వేయలేం కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో హీరోలు ఇలాంటి విషయాల్లో ఒకటికి పదిసార్లు అలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నారు. మంచు మనోజ్ దర్శకుడు శేఖర్ రెడ్డికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనే వార్త అభిమానుల మధ్య చర్చకు దారి తెస్తోంది. కారణం అతను తీసిన రెండు సినిమాలు ఆడకపోవడమే. ఆరెక్స్ 100 ఫేమ్ కార్తికేయతో పెద్ద బడ్జెట్ పెట్టి 90 ఎంఎల్ తీస్తే ఫలితం దక్కలేదు. చిన్న పిల్లలను ప్రధాన పాత్రల్లో పెట్టి తీసిన హౌస్ అరెస్ట్ అసలు వచ్చిన సంగతే ఎవరికీ తెలియనంతగా ఫ్లాపయ్యింది. హనుమాన్ కన్నా ముందు నిర్మాత నిరంజన్ రెడ్డి తీసిన మూవీ ఇది.ఇప్పుడీ శేఖర్ రెడ్డికే మంచు మనోజ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. అత్తరు సాయిబు టైటిల్ ని దాదాపుగా లాక్ చేశారట. మే 20 మనోజ్ పుట్టినరోజు సందర్భంగా దీన్ని లాంచ్ చేయాలనే ప్లానింగ్ జరుగుతోంది. సెలబ్రేషన్స్ గ్రాండ్ గా ఉండేలా చూస్తున్నారని తెలిసింది. ప్రాజెక్ట్ కన్ఫర్మని, ఫైనల్ నెరేషన్ ఈ వారంలోనే పూర్తయ్యాక అప్పుడు మీడియాకు చెప్పే ఆలోచనలో ఉన్నారట. ఈలోగా లీక్ రూపంలో బయటికి వచ్చేసింది. ఫుల్ ఎంటర్ టైనర్ గా రూపొందే అత్తరు సాయిబులో మనోజ్ బాడీ లాంగ్వేజ్, మ్యానరిజం డిఫరెంట్ గా ఉంటాయని అంటున్నారు. కామెడీ ప్రధానంగా ట్రీట్ మెంట్ ఉంటుందని టాక్. వ్యక్తిగత సమస్యలు ఎన్ని ఉన్నా మనోజ్ వేగంగా సినిమాలు చేయాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. భైరవం రిలీజ్ కు రెడీగా ఉంది. తేజ సజ్జ మిరాయ్ లో విలన్ గా నటించడం కొత్త బ్రేక్ ఇస్తుందని ఇప్పటికే టాక్ ఉంది.

## కృష్ణవంశీ ఫటాఫట్ ఆన్సర్స్



టాలీవుడ్ లెజెండరీ డైరెక్టర్లలో ఒకడైన కృష్ణవంశీ.. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ అన్న సంగతి తెలిసిందే. ఆయన తరం దర్శకుల్లో ట్విటర్ వాడేవాళ్లు తక్కువ. తర్వాతి తరం దర్శకులు ట్విట్టర్లో ఉన్నా అంత యాక్టివ్‌గా ఉండరు. కానీ కృష్ణవంశీ మాత్రం అభిమానులతో తరచుగా చిట్ చాట్లు చేస్తుంటారు. ఎవరైనా తనను ట్యాగ్ చేసి తన సినిమాల గురించి కామెంట్స్ చేసినా స్పందిస్తుంటారు. అనామకులకు, హార్ష్ కామెంట్లు చేసే వారికి కూడా ఆయన పద్ధతిగా సమాధానం ఇస్తుంటారు. తాజాగా కృష్ణవంశీ.. ట్విట్టర్ ఫ్యాన్స్‌తో చిట్ చాట్ చేశారు. అందులో వాళ్లు అడిగిన ప్రశ్నలకు ఫటాఫట్ ఆన్సర్లు ఇచ్చారు. ఎంతో ఆసక్తికరంగా సాగిన ఆయన చిట్ చాట్ విశేషాలు ఓసారి చూద్దాం. కృష్ణవంశీ కెరీర్లో 'ఖడ్గం' చాలా స్పెషల్ ఫిలిం. దానికి సీక్వెల్ తీస్తారా అని ఓ అభిమాని అడిగితే..

"లేదండీ. అది సాధ్యం కాదు. క్షమించండి" అనేశారు కృష్ణవంశీ. ఆయన సీక్వెల్స్, రీమేక్, ఫ్రాంఛైజీ సినిమాలకు పూర్తి వ్యతిరేకమని ఎప్పటికప్పుడు చెబుతూనే ఉంటారు. ఐతే మీరు రీమేక్ చేయాల్సి వ్తే 'నిన్నే పెళ్ళాడుతా'ను నాగచైతన్యతో రీమేక్ చేస్తారా అని.. అలాగే నాగచైతన్య-ఎన్టీఆర్‌లతో 'గుండమ్మ కథ' తీస్తారా అని అడిగితే.. "మంచి ఆలోచనే. 150 కోట్లు తీసుకుని వచ్చేయండి. దుల్లకొట్టేద్దాం" అంటూ షార్ప్‌గా కామెంట్ చేశారు కృష్ణవంశీ. మరోవైపు చిరంజీవితో ఎప్పట్నుంచో చేయాలనుకుంటున్న సినిమా సంగతి ఏమైంది అని అడిగితే.. "నాకు ఆ కోరిక ఉంది. ఎప్పట్నుంచో ఆయన్ని అడుగుతున్నాను. కానీ ఎందుకో కుదరడం లేదు.

నా బ్యాడ్ లక్. ఐతే చిరంజీవితో 'రుద్రవీణ' లాంటి సినిమా తీసే సీన్ మాత్రం నాకు లేదు" అని బదులిచ్చారు. చిరుతో ఆపద్బాంధవుడు లాంటి సినిమా తీయమని ఒక నెటిజన్ అడిగితే.. ఆ మాట చిరుకు మీరే చెప్పాలన్నారు కృష్ణవంశీ. జూనియర్ ఎన్టీఆర్‌తో 'రైతు' సినిమా ప్రపోజల్ ఏమైంది అని అడిగితే.. "ఆయన ఇప్పుడు జూనియర్ కాదండీ. ఇంటర్నేషనల్ రేంజ్. నేను ఆయనతో సరిపోను" అన్నారు.

## కొత్త కబుర్లు పంచుకున్న న్యాచురల్ స్టార్



హిట్ 3 ది థర్డ్ కేస్ మొదటి వారంలోనే వంద కోట్ల గ్రాస్ దాటేసి విజయవంతంగా రెండో వారంలోకి అడుగు పెట్టేసింది. ఇండో పాక్ సరిహద్దుల్లో ఏర్పడిన యుద్ధ వాతావరణం వల్ల సినీ సెలబ్రిటీలు వీలైనంత ఈవెంట్లు లేకుండా చూసుకుంటున్నారు కానీ న్యాచురల్ స్టార్ నాని ఈ రోజు హిట్ 3 సక్సెస్ మీట్ పెట్టి ఇలా చేయడం వెనుక ఉద్దేశంతో పాటు కొత్త కబుర్లు పంచుకున్నాడు.


## 'థగ్‌లైఫ్' ఆడియో వేడుక వాయిదా




కథానాయకుడు కమల్‌హాసన్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తున్న చిత్రం 'థగ్‌లైఫ్'. ఈనెల 16న ఈ సినిమా ఆడియో వేడుక చెన్నైలో జరగాల్సివుంది. భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు కమల్‌హాసన్ ప్రకటించారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. 'ఆర్ట్ కెన్ వెయిట్%ా% ఇండియా కమ్స్ ఫస్ట్' అనే శీర్షికతో ఒక ప్రకటన విడుదల చేశారు. 'మన దేశ సరిహద్దులో జరుగుతున్న పరిణామాలు, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మే 16న జరగాల్సిన 'థగ్‌లైఫ్' ఆడియో విడుదలను వాయిదా వేస్తున్నాం.

తిరిగి షెడ్యూల్ వివరాలను తెలుపుతాం. మన సైనికలు మన మాతృభూమి పరిరక్షణలో అంచంచలమైన ధైర్యంతో ముందు వరుసలో ఉండి పోరాటం చేస్తున్నారు. ఇది నిశ్శబ్ద సంఘీభావం కోసం నిర్ణయం తీసుకుంటున్నాం. వేడుకలకు ఇది సరైన సమయం కాదని నేను నమ్ముతున్నా. కొత్త తేదీని త్వరలో ప్రకటిస్తాం' అని ఆయన పేర్కొన్నారు. 'నాయగన్' (1987) వంటి హిట్ మూవీ తర్వాత 38 సంవత్సరాలకు మళ్లీ కమల్‌హాసన్-మణిరత్నం కాంబినేషన్‌లో 'థగ్‌లైప్' సినిమా రానుంది. శింబు, త్రిష, అశోక్ సెల్వన్, ఐశ్వర్యాలక్ష్మి, జోజు జార్జ్, అభిరామి, నాజర్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఉదయనిధి స్టాలిన్, ఆర్.మహేంద్రన్‌బీ శివ అనంత్ భారీ బడ్జెట్‌తో నిర్మించిన నిర్మించిన ఈ సినిమా జూన్ 5న విడుదల కానుంది. ఎఆర్ రెహమాన్ సంగీత దర్శకుడిగా, రవి కె చంద్రన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

## మీనమేషాలు లెక్కబెడుతున్న స్టారర్



చెప్పుకోదగ్గ క్యాస్టింగ్ ఉంది. విడుదల తేదీ ప్రకటిస్తే బిజినెస్ జరిగిపోతుంది. కానీ భైరవం టీమ్ మీనమేషాలు లెక్కబెడుతున్న తీరు ఆశ్చర్యం కలిగిస్తోంది. బెల్లంకొండ సాయిశ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ కలయికలో రూపొందిన ఈ విలేజ్ డ్రామాని మరీ ఆర్ఆర్ఆర్ రేంజ్ లో మల్టీస్టారర్ అనలేం కానీ మినీ స్టారరని చెప్పొచ్చు. ఆల్రెడీ ఒక పాట చార్ట్ బస్టర్ అయ్యింది. పోస్టర్లు, టీజర్ జనంలో ఆసక్తిని పెంచాయి. తమిళ సూపర్ హిట్ గరుడన్ రీమేక్ గా రూపొందిన భైరవంకు నాంది ఫేమ్ విజయ్ కనకమేడల దర్శకత్వం వహించారు. శంకర్ కూతురు అదితి శంకర్ టాలీవుడ్ కు హీరోయిన్ గా పరిచయమవుతోంది.అన్నీ బాగానే ఉన్నా ఎలాంటి చప్పుడు చేయకుండా భైరవం ఇంత మౌనంగా ఎందుకు ఉందనే సందేహం రావడం సహజం. మంచు విష్ణుతో ఉన్న విభేదాల దృష్ట్యా కన్నప్పకు పోటీగా ఈ సినిమాని రిలీజ్ చేయాలని మనోజ్ పట్టుబడుతున్నట్టుగా ఒక వెర్షన్ ఉంది. అదే నిజమైతే జూన్ 27 అని ప్రకటించేయాలి. కానీ అలా జరగలేదు. వాస్తవమేంటో టీమ్ కే తెలుసు.

ఇంకో వైపు ఓటిటి డీల్ ఎంతకీ తెగకపోవడం వల్లే నిర్మాత డేట్ వేయలేకపోతున్నారని ఇన్ సైడ్ టాక్. ఆశించిన దానికన్నా తక్కువ మొత్తం ఆఫర్ చేయడం వల్ల వేచి చూసే ధోరణిలో ఉన్నట్టు చెబుతున్నారు. ఇప్పటికే డిలే వల్ల బజ్ తగ్గడం మొదలయ్యింది. చూస్తుంటే మేలో రావడం దాదాపు అసాధ్యమే. వచ్చే వారం స్లాట్ ఖాళీగా ఉన్నా భైరవం యూనిట్ నుంచి ఎలాంటి సౌండ్ లేదు. నెలాఖరులో 30న విజయ్ దేవరకొండ కింగ్ డమ్ ఉంది. ప్రస్తుతానికి వీళ్ళు అదే తేదీకి కట్టుబడ్డారు. ఒకవేళ పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు వస్తే వాయిదా పడొచ్చు. అది కూడా ఇంకా తేలలేదు. జూన్ 20 కుబేర, సితారే జమీన్ పర్ ఉన్నాయి. ఆపై వారం 27 కన్నప్ప దిగుతాడు. అటుపై జూలైలో ఇంకా కష్టం. ఇంత స్పష్టంగా సమీకరణాలు కనిపిస్తుంటే భైరవం ఇంకా విడుదల తేదీ దోబూచులాడటం గమనార్హం. ఎక్కువ ఆలస్యం చేసినా ఉన్న బజ్ తగ్గిపోయే ప్రమాదముంది.

## వైవీఎస్.. మళ్లీ వచ్చారు



టాలీవుడ్లో ఒకప్పుడు మాంచి క్రేజ్ సంపాదించుకున్న దర్శకుల్లో వైవీఎస్ చౌదరి ఒకరు. లాహిరి లాహిరి లాహిరిలో, సీతయ్య, దేవదాసు చిత్రాలతో ఒక దశలో ఆయన ఊపుమీదున్నారు. కానీ 'ఒక్క మగాడు' తర్వాత ఆయన కెరీర్ తిరగబడింది. దాంతో మొదలుకుని వరుసగా డిజాస్టర్లు ఇచ్చి అడ్రస్ లేకుండా పోయారు. 'రేయ్' తర్వాత చాలా ఏళ్ల పాటు చౌదరి కనిపించలేదు. ఇక మళ్లీ ఆయన ఓ సినిమా చేయడం కష్టమే అనుకున్నారంతా. కానీ గత ఏడాది నందమూరి జానకిరామ్ తనయుడు కొత్త ఎన్టీఆర్‌ను హీరోగా పరిచయం చేయబోతున్నట్లు ప్రకటించి మళ్లీ వార్తల్లోకి వచ్చారు. రెండు మూడు నెలల పాటు ఈ సినిమా గురించి వరుసగా అప్‌డేట్స్ ఇస్తూ బాగానే హంగామా చేశారు చౌదరి.హీరోగా పరిచయమవుతున్న ఎన్టీఆర్, హీరోయిన్‌గా ఎంట్రీ ఇస్తున్న వీణారావులకు సంబంధించి ఇంట్రో వీడియోలు ఆకట్టుకున్నాయి. కీరవాణి, చంద్రబోస్, సాయిమాధవ్ బుర్రా లాంటి టాప్ టెక్నీషియన్లను ఈ సినిమాకు ఎంచుకున్నారాయన. ఐతే ఇలా వరుసగా అప్‌డేట్స్ ఇస్తూ తన రీఎంట్రీ మూవీని వార్తల్లో నిలబెట్టిన చౌదరి.. ఆ తర్వాత ఉన్నట్లుండి సైలెంట్ అయిపోయారు. ఈ సినిమా ఎప్పుడు మొదలవుతుందో చెప్పలేదు. షూటింగ్, రిలీజ్ గురించి అప్‌డేట్స్ లేవు. సైలెంటుగా షూటింగ్ చేస్తున్నారా అన్న దానిపైనా స్పష్టత లేదు. దీంతో సినిమా ముందుకు కదులుతుందా.. ఆగిపోతుందా అన్న సందేహాలు కలిగాయి. ఐతే ఎట్టకేలకు చౌదరి కొత్త అప్‌డేట్‌తో రెడీ అయ్యారు. మే 12న ఈ సినిమా ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించబోతున్నారు. ఇందుకోసం ఒక విశిష్ఠ అతిథిని తీసుకొస్తున్నారు.

## మహాభారతం పేరుతో మార్కెటింగ్ చేస్తున్నారా



ఈ మధ్య అమీర్ ఖాన్ ఇంటర్వ్యూలలో మహాభారతం ప్రస్తావన ఎక్కువగా వస్తోంది. ఇది తన డ్రీం ప్రాజెక్ట్ అంటూ త్వరలోనే స్క్రిప్ట్ పనులు మొదలుపెడతానంటూ పదే పదే చెప్పుకోవడం మీడియాలో హైలైట్ అవుతోంది.

ముందు కర్ణుడి పాత్రను ఆధారంగా చేసుకుని దాన్ని హైలైట్ చేస్తామని అన్నారు. తాజాగా కృష్ణుడి క్యారెక్టర్ తనకు ఎంతో ఇష్టమని, ఎంతో స్ఫూర్తినిస్తుందని మరో చోట చెప్పారు. ఇలా తరచు మాటలు మారుస్తున్న అమీర్ భాయ్ నిజంగా అంత గ్రాండ్ స్కేల్ మీద భారతాన్ని తెరకెక్కిస్తాడా అనేది వేయి డాలర్ల ప్రశ్న. కొంచెం లోతుగా ఆలోచిస్తే ఇతరత్రా కారణాలు కనిపిస్తున్నాయి. జూన్ 20 విడుదల కాబోతున్న సితారే జమీన్ పర్ మీద అమీర్ ఖాన్ కు బోలెడు ఆశలున్నాయి. తన పూర్వ వైభవాన్ని తీసుకొచ్చే సినిమా అవుతుందని గంపెడు నమ్మకంతో ఉన్నాడు. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ యూత్ ఎమోషనల్ ఎంటర్ టైనర్ కి మంచి బజ్ ఉంది కానీ మరీ భీభత్సంగా అయితే లేదు. లాల్ సింగ్ చద్దా కొట్టిన దెబ్బకు అమీర్ ఇమేజ్ ప్లస్ మార్కెట్ లెక్కల్లో కొన్ని మార్పులు వచ్చాయి. అందులోనూ సితారే జమీన్ పర్ మాస్ ఆడియన్స్ ని ఆకర్షించే కమర్షియల్ సబ్జెక్టు కాదు. సో ఓపెనింగ్స్ తో మొదలుపెట్టి టాక్ దాకా ఎన్నో అంశాలు బాక్సాఫీస్ రన్ ని ప్రభావితం చేయబోతున్నాయి. ఇదంతా దృష్టిలో పెట్టుకునే మహాభారతం టాపిక్ తీసుకురావడం ద్వారా జనాల అటెన్షన్ తనమీదకు వచ్చేలా అమీర్ ఖాన్ చేసుకుంటున్నాడనేది ఒక బాలీవుడ్ వర్గం విశ్లేషణ. దీన్ని పూర్తిగా కొట్టిపారేయలేం. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ యూత్ ఎమోషనల్ ఎంటర్ టైనర్ కి మంచి బజ్ ఉంది కానీ మరీ భీభత్సంగా అయితే లేదు. లాల్ సింగ్ చద్దా కొట్టిన దెబ్బకు అమీర్ ఇమేజ్ ప్లస్ మార్కెట్ లెక్కల్లో కొన్ని మార్పులు వచ్చాయి.

Printed, Published, Edited, Owned by **MALDE SRISAILAM**, Published from H.No. 10-59, Rajapur, Balanagar, Mahabunagar, PIN - 509202.
and Printed from **MYTHRI ART PRINTERS**, 10 DCC COMPLEX, MAHABUBNAGAR - 509001. **RNI No. TELTEL/2016/69810**, Editor **MALDE SRISAILAM.** Ph: 9849476895